నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | జనవరి 20, 2024 | www.navatelangana.com

నేడు నగరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డీఈ మల్లికార్జున్ తెలిపారు. స్టేషన్ రోడ్, జీఆర్‌గుట్ట, గిర్మాజీపేట, గ్రెయిన్ మార్కెట్, జేపీఎన్ రోడ్, లక్ష్మీ పురం, మండి బజార్, చార్ బౌలి, అజాంజాయిమిల్, ఎస్ఆర్‌టీ, టీఆర్‌టీ, అబ్బనికుంట, యాకూపూర, గొర్రేకుంట క్రాస్, నర్సంపేట రోడ్, ఈఎస్ఐ హాస్పిటల్, జాన్ పీర్లు, ఫోర్ట్ వరంగల్ స్తంభంపల్లి, ధర్మారం రోడ్డు, గొర్రెకుంట, కీర్తి నగర్ హౌసింగ్‌బోర్డ్, గరీబ్‌నగర్, కరీమాబాద్ రోడ్, శాంతినగర్, రామాలయం, లక్ష్మీ నగర్ లలో, శంభు ని పేట, మహంకాళి, రంగసాయిపేట, హంస బేకరీ, కుమ్మరివాడ తెలంగాణ కాలనీ, మామునూర్ పరిధి నక్కలపల్లి, మామునూరు లలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, దేశాయిపేట తిలక్ రోడ్, ఎల్‌బీనగర్, మోహిన్‌నగర్, వరంగల్ హాస్పిటల్ మెయిన్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, పోచమ్మమైదాన్, 2 బ్యాంక్ కాలనీ, భారతి కాలేజ్, శాంతినగర్ గాయత్రి కాలనీ మార్కండేయ గుడి 80 ఫీట్ల రోడ్డు ఉదయం 8 గంటల నుండి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు.

'నవతెలంగాణ' ప్రజాగొంతుకగా నిలవాలి : ఎస్సై

నవతెలంగాణ-నెక్కొండ



ప్రజా సమస్యలపై గళమెత్తి పరిష్కార దిశగా ప్రజాగొంతుకగా నిలువాలని నెక్కొండ ఎస్సై షేక్ జానీపాషా అన్నారు. నెక్కొండ పోలీస స్టేషన్‌లో 'నవతెలంగాణ 2024 క్యాలెండర్'ను సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలపై నవతెలంగాణ పత్రిక పోరాటాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్యాంసుందర్, పర్సు నాయక్, పూర్ణ చందర్, రవికుమార్, వెంకటేశ్వర్లు, యాకమ్మ, స్వామినాయక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ విభాగాల సమన్వయంతోపాటు ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కలిసి పనిచేద్దామని వరంగల్ పోలీసుకమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా అధికారులకు సూచించారు. శుక్రవారం హన్మకొండ పోలీసు కమిషనరేట్‌లో ఈనెల 15 నుండి వచ్చే ఫిబ్రవరి వరకు నిర్వహించే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని పోలీసు కమిషనర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గంటకు 50కిపైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే, 19మంది మరణిస్తున్నారన్నారు. రోజురోజుకీ వాహనాల సంఖ్య పెరుగుతుందని, దీంతో రోడ్డు ప్రమాదాలు అదేస్థాయిలో పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డుప్రమాదాల నివారణలో ప్రజలు సైతం భాగస్వాములు కావాలన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలతో మరణించిన వారి కుటుంబాలు రోడ్డునపడడంతో వారి జీవితాలు చిధ్రమవుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు ప్రణాళికతో ముందుకుపోవాలన్నారు. హైస్పీడ్ వాహనాల వినియోగంలో వాహనదారులతోపాటు వారి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించాలన్నారు.

అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడం లాంటి చర్యలకు వాహనదారులు పాల్పడకుండా కళాశాల విద్యార్థులతోపాటు ప్రజలకు అవగాహన తరగతులను నిర్వహించాలన్నారు. జాతీయ, రాష్ట్రప్రధాన రహదారులు కలిసే చోటనున్న గ్రామాల్లో రోడ్డు సేఫ్టీకమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్‌అవర్‌లో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా మరణాలశాతాన్ని తగ్గించవచ్చున్నారు. రాష్ట్ర రోడ్డు సేఫ్టీవిభాగానికి చెందిన ఇన్స్‌పెక్టర్ రవి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై రూపొందించిన వాల్ పోస్టర్‌ను సీపీ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా డీటీవో పురుషోత్తం, ఆర్టీఓరంగారావు, ఏసిపిలు జితేందర్‌రెడ్డి, రమేష్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత, ఎంవీఐలు రమేష్ రాథోడ్, రవీందర్, స్వర్ణలత, షాలిని, ఫహిమా, శ్రీనివాస్, చాంబర్ ఆఫ్‌కామర్స్, బులియన్ మార్కెట్ అధ్యక్షులు బి.రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీల్లో ప్రమాద లక్షణాలు గుర్తించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



ముందస్తుగా గర్భిణీ స్త్రీలలో ప్రమాదకర లక్షణాలను గుర్తించి తగిన చికిత్స, సలహాలు అందించడం ద్వారా మాత మరణాల రేటును శిశు మరణాల రేటును తగ్గించవచ్చని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావుపేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రెగ్నెన్సి మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్ శిక్షణలో భాగంగా 8 పిహెచ్‌సిల వైద్యాధికారులు, ఏఎన్ఎంలకు లర్నింగ్ మేనేజ్మెంట్ స్కిల్స్ 'అమ్మ కోసం' యాప్‌పై అర్మన్ స్వచ్ఛంద సంస్థ, వారితో శిక్షణ డీఎంహెచ్ఓ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఇఫ్తికర్ అహ్మద్, డాక్టర్ రుబినా, నాగరాజు, డిపిహెచ్ఎన్ఓ సుశీల, హెచ్ఈఈఓ చంద్రశేఖర్, డెప్యూటీ డెమో ప్రసాద్, పిహెచ్ఎన్ భాగ్య లక్ష్మి, డిడిఎం ప్రవీణ్, పీహెచ్‌సీల వైద్యాధికారులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బీమాక్లెయిమ్‌లు చెల్లించాలి

నవతెలంగాణ-నల్లబెల్లి



గత కొన్ని నెలలుగా గీత కార్మికులు గాయపడి మతి చెందిన వారి పెండింగులో ఉన్న ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, ప్రచార కార్యదర్శి ఊడుగుల సునీత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పేరుమండ్ల రాజకుమార్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రమేష్ గౌడ్ హాజరై గౌడ సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దెల సాంబయ్యగౌడ్, తడుక అశోక్‌గౌడ్, సట్ల శ్రీనివాస్‌గౌడ్, మచ్చిక రవీందర్ గౌడ్, ఏరుకొండ సదానందంగౌడ్, సుద్దాల ఆనందం గౌడ్, సట్ల రమేష్ గౌడ్, పెరుమండ్ల రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-నల్లబెల్లి

రైతులకు, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు అందించి ఆర్థిక చేయూతను అందించడమే జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లక్ష్యమని సంబంధిత శాఖ నోడల్ అధికారి పి.స్రవంతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని డిసిసి బ్యాంకును శుక్రవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం బ్యాంకు మేనేజర్ కత్తుల నరేందర్ అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌ఆఫీసర్ వెంకటరమణ, క్యాషియర్ కే శతి, బోలోనిపల్లె వివోఏ రమేష్, సింధు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-నెక్కొండ



గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీ సంతుసద్గురు సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి శుక్రవారం గొట్లకొండ గ్రామ శివారు బిక్కాతండాలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ మాలోతు వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీతారాంనాయక్ మాట్లాడుతూ ఎక్కువ విస్తీర్ణంలో ఆలయనిర్మాణం రాష్ట్రంలో ప్రథమంగా చేపడు తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, గొట్లకొండ, అజ్మీరమంగ్యాతండా సర్పంచ్‌లు తులసీవెంకన్న, సరోజ వెంకట్, ఎంపీటీసీ సరోజశంకర్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ సింగ్, జిల్లాఅధ్యక్షులు మాలోతుదేవేందర్, యూత్ అధ్యక్షులు సిద్ధునాయక్, మాజీ సర్పంచ్ నైజాం నాయక్, బిచ్చునాయక్, యాకునాయక్, నెహ్రూనాయక్, నరేష్‌నాయక్, శివ, దల్‌సింగ్, బుజ్జి, అమ్మీనాయక్ తదితరులు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-నల్లబెల్లి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అనేక రకాల బీమాలు, యువతకు ప్రోత్సాహకాలు అందించడమే మన సంకల్పం వికాసిత భారత్ అని ఏపీజీవీబీ మేనేజర్ జనార్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా మనసంకల్పం వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణములో ప్రొజెక్టర్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి ఆచార్య, స్థానిక ఎంపీటీసీ జన్ను జయరావు, పంచాయితీ కార్యదర్శి ధర్మేందర్, వెలుగు ఏబీఎం సునీత, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ (యు)ని పటిష్ట పరచాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రజా వ్యతిరేక మనువాద పాలకులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలను సిద్ధంచేసి ఎంసీపీఐ (యు) పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్ట పరచాలని, ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దలకు రమేష్ పిలుపునిచ్చారు. మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి దామ సాంబయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా గోనె కుమారస్వామి, రమేష్ లు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలోనాయకులు నాగేల్లి కొమురయ్య, కుసుంబా బాబురావు, కన్నం వెంకన్న, డివిజన్ నాయకులు జన్ను రమేష్, మార్తానాగరాజు, సాంబయ్య, వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నుండి రూ.2.50 లక్షలు మంజూరు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ 6 వ డివిజన్ బొక్కలగడ్డకు చెందిన అబ్దుల్ ఖాదిర్ మొహమ్మద్ అనారోగ్యంతో నిమ్స్‌హాస్పిటల్‌లో చేరగా వైద్య ఖర్చులకు రూ.5 లక్షలు ఖర్చు అవుతాయని అధికారులు చెప్పడంతో బాధితులు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి తమ సమస్యను విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాయిని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.2.50 లక్షలు మంజూరు చేసి కుటుంబ సభ్యులు, కూతురు అయేషా సిద్ధఖికి అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, డివిజన్ అధ్యక్షుడు అగార్డీది శివాజీ, బొమ్మతిరాకేశ్‌లు పాల్గొన్నారు.

శానిటేషన్ విధానాల అధ్యయనానికి జపాన్ బృందం పర్యటన



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరంలో అమలు చేస్తున్న శానిటేషన్ విధానాల అధ్యయనానికి జపాన్‌కు చెందిన ద్విసభ్యబృందం శుక్రవారం నగరంలో పర్యటించింది. కార్యక్రమంలోభాగంగా బల్దియా ప్రధానకార్యాలయంలో నగరమేయర్ గుండు సుధారాణిని బృంద సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా మేయర్ గ్రేటర్ వరంగల్‌లో అమలు చేస్తున్న అత్యాధునిక శానిటేషన్ పద్ధతులను తెలియజేశారు. జపాన్ శానిటేషన్ కౌన్సిల్ అసోసియేషన్ నుండి ఇద్దరు సభ్యులు నగరంలో పర్యటించి ఆసియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ వారు అందజేసి న అసైన్మెంట్‌ను అధ్యయనం చేయడానికి వచ్చారన్నారు.

ఈ పర్యటనలో భాగంగా జీడబ్ల్యుఎంసీ నిర్వహిస్తున్న మలశుద్ధి నిర్వహణల అధ్యయనంలో భాగంగా అమ్మవారిపేట లోని కేంద్రాన్ని సందర్శించి ప్లాంట్ ట్రీట్మెంట్‌ల సామర్థ్యం ఎంత? నిర్వహణ చేసేవారు, విధివిధానాలను అడిగి తెలుసుకున్నారన్నారు. ఉత్పత్తి అయ్యే సహఉత్పన్నాలు గురించి వివరించామని, అంత్య ఉత్పన్నాల వినియోగంవంటి అంశాలను అధ్యయనానికి నగరానికి చేరుకున్నారని పేర్కొన్నారు. అమ్మవారిపేటలో మరో 150ఎంఎల్‌డి ఎఫ్ఎస్‌టీపీ త్వరలో వినియోగంలోకి వస్తుందని మేయర్ తెలుపగా ఈ నేపథ్యంలో బల్దియాలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును బృందం ప్రశంసిస్తూ హర్షంవ్యక్తం చేశారు. ఎఫ్ఎస్‌టిపిల నిర్వహణలో ఎస్‌హెచ్‌జీ బందాలను భాగస్వామ్యం చేయడం, బంకాబయో వారిచే నిర్వహించే ట్రీట్‌మెంట్ విధానం, పారిశుధ్య సిబ్బంది, ఆరోగ్యం పట్ల బల్దియా తీసుకుంటున్న చర్యలు మేయర్ వారికి తెలియజేశారు. 14420 టోల్ ఫ్రీ నంబర్ గురించి నగరవాసుల్లో చైతన్యం కల్పించి ప్రతీ మూడేళ్లకోసారి సెప్టిక్ ట్యాంక్‌లను క్లీనింగ్ చేయిస్తున్నట్లు మేయర్ తెలిపారు. జీడబ్ల్యుఎంసీ అనుసరిస్తున్న విధానాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన బృందం ప్రత్యేకంగా అభినందించారు. మహానగరం ఒక నేర్చుకునే వేదిక లా ఉందని కితాబిచ్చారు. పర్యటనలో భాగంగా జపాన్ బృందం అమ్మవారిపేటలో మల శుద్ధీకరణ కేంద్రం తోపాటు ఎంజీఎంలో నిర్వహిస్తున్న ఎస్‌టిపి కేంద్రాన్ని పరిశీలించింది. అనంతరం జపాన్ బంద సభ్యులను మేయర్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కో ఆపరేషన్, ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ కత్సుయోషి సుడో, ఇంటర్నేషనల్ ఎఫైర్స్ మేనేజర్ డా. ఫ్రైరే ఫ్లెమండ్ తోపాటు అస్కి ప్రతినిధి డా.రాజ్ మోహన్ రెడ్డి, సభ్యులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం రవాణాలో అంతరాయం కలుగనీయవద్దు

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

టెండర్ దక్కించుకున్న గుత్తేదారులు బియ్యం రవాణా లో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరం లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ షాపులకు, ప్రభుత్వ పాఠశాలలకు, వసతి గృహాలు, అంగన్‌వాడీ సెంటర్లకు బియ్యం రవాణాకు సంబంధించిన టెండర్‌ను గుత్తేదారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ డ్రా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరంకు సంబం ధించి బియ్యం రవాణాకు సంబంధించి టెండర్లు వరంగల్ నుండి ముగ్గురు, నర్సంపేట, వర్ధన్నపేట ల నుండి ఒక్కరు చొప్పున టెండర్లు కోడ్ చేయగా అతి తక్కువ ధర పలికిన గుత్తేదారికిబియ్యం రవాణా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం సంధ్యారాణి, రవాణాశాఖ అధికారి, విద్యాశాఖ సంబంధిత సివిల్ సప్లై అధికారులు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణలో భాగస్వామ్యం తప్పనిసరి : కలెక్టర్

నవతెలంగాణ-సుబేదారి



హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణలో ప్రభుత్వ విభాగాలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తప్పనిసరని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. ఎయిడ్స్ పట్ల అవగాహన చాలా ముఖ్యమన్నారు. ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ,ఉమ్మడి జిల్లాకు సంబంధించిన హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ ,నివారణ సంస్థ సమన్వయ సమావేశాన్ని నేడు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా అమలు అవుతున్న అవగాహన కార్యక్రమాలు, ఏఆర్టీ సెంటర్ ద్వారా మందులు, పెన్షన్ల లబ్ధిదారుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. దీనిలో భాగంగా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ముఖ్యమైనటువంటి లక్ష్యమైనా 95 శాతం సాధించడానికి ప్రతి ఒక్క అధికారి ,స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహకారాన్ని అందించి హన్మకొండ జిల్లా హెచ్ఐవి నివారణలో ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో భాగంగా జనవరి 12వ తేదీన జైపూర్లో నిర్వహించిన జాతీయస్థాయి క్విజ్ కాంపిటీషన్ లో హెచ్ఐవి ఎస్టిఐ లో ద్వితీయ బహుమతి సాధించిన గండి సహస్ర, నలిమేల అక్షయను ప్రత్యేక అభినందనలు తెలియజేసి శాలువా, బొకేతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా జిల్లాస్థాయి ప్రథమ స్థానం నుంచి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన కాకతీయ మెడికల్ కాలేజ్ నర్సింగ్ స్టూడెంట్స్ కు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు, హెచ్ఐవి ఎయిడ్స్ కొరకు పనిచేస్తున్న సిబ్బందికి గుర్తింపు పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లు రాధికా గుప్తా, మహేందర్ జి, ట్రైని కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డిఆర్ఓ గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్మోహన్ రావు, డిడి బిసి శ్రీరామ్ రెడ్డి, డీపీఓ జగదీశ్వర్, డి డబ్ల్యూ ఓ మధురిమ, జిల్లా సివిల్ సప్లై అధికారి వసంతలక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర యూత్ కోఆర్డినేటర్ అన్వేష్, జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్, డెమో అశోక్ రెడ్డి, మేనేజర్, స్వప్న మాధురి, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నియమాలు పాటించాలి

నవతెలంగాణ-మట్టెవాడ

వాహనాల దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని వరంగల్ ట్రాఫిక్ సిఐ వెంకన్న వాహనదారులకు సూచించారు. శుక్రవారం వరంగల్ ఎంజీఎం కూడలిలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహన దారులను ఆపి ట్రాఫిక్ నియమాలపై ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే కలిగే దుష్పరిణామాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ నగరంలో వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. సిగ్నల్ జంప్ చేయవద్దని అన్ని ధ్రువపత్రాలు దగ్గర్లో ఉంచుకోవాలని జిరాక్స్‌లు, ఫోన్లో చూపెట్టడాలు చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు పూర్ణచందర్ రవి, శ్రవణ్ భాను ప్రకాష్, ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

డీఎస్ఓగా శివప్రసాద్ రెడ్డి నియామకం

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలో జిల్లాపౌర సరఫరాల కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న డీఎస్ఓ చందన్ కుమార్ ఇటీవల ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వరంగల్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా శివప్రసాద్‌రెడ్డి నియామకం అయ్యారు. శివప్రసాద్ రెడ్డి గతంలో సంగారెడ్డి నారాయణపేట నుండి విధులు నిర్వర్తించి ఇటీవల వరంగల్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వానాకాలంయాసంగి 2022-23 సీఎంఆర్ డెలివరీస్ రైస్ మిల్లర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఖరీఫ్, రబీ 2022-23కి పెట్టవలసిన బియ్యం 2024 జనవరి 31 లోపు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు.

వరుస చోరీల్లో నిందితుల అరెస్ట్ : రూ.5లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట, ఖానాపురంలలో తాళాలు వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని వరస చోరీల సంఘటనలలో ముగ్గురు నిందుతులను అరెస్టు చేసి సొత్తు స్వాధీనం పర్చుకున్నట్లు డీసీపీ పీ.రవీందర్ తెలిపారు. శుక్రవారం పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ ఈ నెల 15న ఖానాపురంకు చెందిన మడిపెద్ది వినయ్, గొటుకుల నవీన్, నర్సంపేటకు చెందిన బాదం సాయి కుమార్ అనే ముగ్గురు మద్యం సేవిస్తూ బిర్యానీలు తింటూ జల్సాలకు అలవాటు పడ్డారు. ఇటీవల జల్సాలకు డబ్బులు లేకపోవడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. ఖానాపురం గ్రామానికి చెందిన కుసుమ దినీష్ కుటుంబ సభ్యులు వేములవాడకు మొక్కులు అర్పించడానికి వెళ్లారు. ఈ నెల 15న ఈ ముగ్గురు కలిసి బాదం సాయికుమార్ అనే వ్యక్తికి చెందిన స్కూటీపై వెళ్లి కుసుమ దినీష్ ఇంటి వద్ద చలి మంటలు కాసుకొంటూ అర్ధరాత్రి వరకు వేచి చూసి రోడ్డు మీద ఎవరు లేని చూసి కుసుమ దినీష్ నానమ్మ ఇంటికి వెళ్లి ఇనుప రాడ్‌తో తాళాలు పగలకొట్టి ఇంట్లోని బంగారం, వెండి ఆభరణాలు అపహరించారు. తర్వాత ఈ నెల 17న నర్సంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలో రెండు ఇండ్లు తాళాలు వేసి ఉండడం గమనించారు. ఈ ముగ్గురు కలిసి గొటుకుల నవీన్ ద్విచక్ర వాహనంపై వెళ్లి మొలుగూరి నాగేందర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు అనే వ్యక్తుల ఇంటి తాళాలను ఇనుప రాడ్‌లతో పగలకొట్టారు. ఇంట్లోని బీరవాలోని రూ.3లక్షలు అపహరించారు. పక్కనే ఉన్న మరో ఇంట్లోకి చొరబడి వెండి తాంబులం, రెండు వెండి ఏనుగులు ఒక జత వెండి పట్టీలు, వెండి పూజ సామాగ్రిలను దొంగతనం చేశారు. ఈ మొత్తం సొమ్మును వరంగల్‌లోని ఏదైనా షాపులో అమ్ముకొని వచ్చిన డబ్బులు సమానంగా పంచుకుందామని నిర్ణంచుకున్నారు.ఈ నెల 19న రెండు ద్విచక్ర వాహనాలపై ఆభరణాలు పట్టుకొని వెళ్తుండగా ఖానాపురం శివారు పాకాల వాగు బ్రిడ్జి వద్ద పోలీసులకు తారసపడ్డారు. వీరిని విచారణ చేయగా సొమ్ము డబ్బులు అపహరించినట్లు అంగీకరించారు. ఈ సంఘటనలో కుసుమ రాజమ్మ ఇంట్లో దొంగతనం చేసిన రూ.11,000 మొలుగూరి నాగేందర్‌కు చెందిన రూ.3లక్షల నగదు, ఇమ్మడి వెంకటేశ్వర్లుకు చెందిన రూ.90వేల విలువజేసే సొత్తును నిందుతుల వద్ద నుంచి స్వాధీన పర్చుకున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ నేరాలను త్వరితగతిని చేధించి నిందుతులను పట్టుకొని సొత్తు స్వాధీనపర్చుకోవడంలో దుగ్గొండి సీఐ కిషన్, నర్సంపేట సీఐ ఎస్.రవికుమార్, ఖానాపురం ఎస్ఐ మాధవ్, ఎస్ఐ ఎస్.రవి, సీహెచ్ రాజు తదితర కానిస్టేబుల్‌ను అభినందించారు. నేర విచారణలను పర్యవేక్షించిన ఏసీపీ పీ.తిరుమల్‌ను అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అందజేసిన నగదు పారితోషికాన్ని అందజేశారు. ఇటీవల జల్సాలకు అలవాటు పడి యువకులు పెడదారి పడుతూ దొంగతనాలకు అలవాటు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను గుర్తించాలని చెడు మార్గంలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీసీపీ సూచించారు.

పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పట్టభద్రులం దరూ తప్పకుండా ఓటునమోదు చేసుకోవాలని తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోరం (టీజీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజు కోరారు. గురువారం హనుమకొండలోని విద్యారణ్యపురి, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో ఓటుహక్కు దరఖాస్తు ఫారాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. 2020 సెప్టెంబరు 1 తేదీ వరకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు ఓటు నమోదు చేసుకు నేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు.

ఆర్ట్స్ కళాశాలతో రెసిడెన్షియల్ కళాశాల ఎంఓయు



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ములుగు ఐటిడిఏ ఏటూరు నాగారంవారు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పొలిటికల్ సైన్స్ విభాగం ,తెలుగు విభాగాలతో పరిశోధన రంగాలలో ఎంఓయు ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ఆధ్వర్యంలో టిటిడబ్ల్యూఆర్ డిసి ములుగు ఐటిడిఏ ఏటూర్ నాగారం కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలైన డాక్టర్ కే.రాధిక, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు అయినటువంటి డాక్టర్ టి.సంజీవ్ పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అదేవిధంగా తెలుగు విభాగం వారు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే లక్ష్మీనారాయణ డాక్టర్ శేషు , తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ శివ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు వికాస్ మాస్టర్‌జీ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



2023 నవంబర్ 30న ఓటు హక్కు వినియోగించుకుని ఊరి నుండి కళాశాలకు తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురై వికాస్ మాస్టర్జీ విద్యార్థులు ఇద్దరికీ రెండు కాళ్ళు, వారి తండ్రి రవీందర్ రెండుకాళ్లు విరగడంతోపాటు వారి తల్లి మానస మృతి చెందారు. ఈ విషాద పరిస్థితిలో ఆ కుటుంబానికి అండగా నిలబడటానికి వికాస్ మాస్టర్జీ విద్యార్థులు, యాజమాన్యం ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం రూ.1 లక్షను శుక్రవారం ఆసుపత్రి సందర్శన కు వచ్చిన రవీందర్‌కు మాస్టర్జీ విద్య సంస్థల చైర్మన్, కూడా మాజీ చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ నగదును అందచేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, వీర హనుమాన్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

బాలల సంరక్షణే ధ్యేయంగా పనిచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

బాలల సంరక్షణ ధ్యేయంగా పనిచేసి బాలల స్నేహపూర్వక జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర బాలల పరిరక్షణ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు రూపొందించిన 2024 సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అధ్యక్షతన ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలల రక్షణ సంరక్షణ కోసం అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని, ముఖ్యంగా రక్షణ సంరక్షణ లేని పిల్లలను గుర్తించి బాలలసంక్షేమ సమితి ఆదేశాల ప్రకారం పునరావాస చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నిలుపుదల అక్రమ రవాణా, అక్రమ దత్తత , బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిరంతరం కృషి చేసి బాల బాలికల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు.

టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బాలల పరిరక్షణ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బాలల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌నాయకులు బైరి సోమయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ పుల్లూరు వేణు గోపాల్, ఫోరం నాయకులు వంచ రాజ్యలక్ష్మి, సింధురాణి, కళ్యాణి, పి.సంతోష్‌కుమార్, ఎస్.ప్రవీణ్ కుమార్, అధికారులు ఎ.మాధవి, కార్యదర్శి సంగి చైతన్య పి.విజయ్ కుమార్, కే.మధురిమ, మేరుగు సుభాష్, డీపీవో రాధ, మౌనిక, నగేష్, శివ ప్రసాద్, సతీష్ కుమార్, సునీల్, సుజాత, సీత, జయధర్,అనిత, ఎస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

ఎమ్మెల్సీ ఓటు కోసం అ ర్హులైన వారు దరఖాస్తు చేసు కోవాలని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హ నుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ కోరా రు. శుక్రవారం వరంగల్ ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు గడువు ఉన్నందున 2021 అక్టోబర్ 31 తేదీ లోపు డిగ్రీ పూర్తి అయినటువంటి పట్టభద్రులంతా కూడాఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చన్నారు. ఎవరికైనా అసౌకర్యం ఉండి ఓటు హక్కు నమోదు కోసం ఇబ్బంది పడినట్లయితే బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫామ్ 18 ఉంటుందని వారి వివరాలను రాసి ఇచ్చినట్లయితే ఓటు హక్కు కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్, కార్పొరేటర్ ఎలకంటి రాములు, నాయకులు పులి రజనీకాంత్, నయిమోద్దీన్, జానకిరాములు, సదాంత్, సదానందం, శ్రీధర్, శ్రీకాంత్, పరశురాములు, వేణు, భీమ్‌రాజ్, వెంకన్న, రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

21న సీపీఐ సమావేశం

నవతెలంగాణ-హనుమకొండ



రానున్న పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసేందుకు సిపిఐ సన్నద్ధమవుతున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు తెలిపారు.శుక్రవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఏర్పడిన ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఒకస్థానాన్ని సిపిఐ కోరుతున్నదని, అందులో వరంగల్ పార్లమెంటు స్థానాన్ని తాము కోరుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఈనెల 21న ఉదయం 11గంటలకు హనుమకొండలోని హరిత హోటల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, రాసమల్ల దీనా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

- **బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**

నవతెలంగాణ-హన్మకొండ



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్రంలోని రైతులంద రికి తక్షణమే రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేసేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటి పాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వమని ప్రచార ఆర్భాటంగొప్పగా చేసిందని ఆచరణలో రైతు సమస్యల పరిష్కారంలో, రైతు ఆత్మహత్యల నివారణలో ఘోరంగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో రైతు రుణమాఫీ పై ఇచ్చిన హామీపై రైతులు ఎంతో నమ్మకంతో ఉన్నారని వారికి ఎంత ఎక్కువ రుణం ఉన్నా అందులో రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతు ప్రయోజనాలను కాపాడాలన్నారు.

రాష్ట్రంలో రైతుకూలీల సంక్షేమానికి, వ్యవసాయ అభివద్ధికి ప్రభుత్వం పాటుపడాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

రానున్న ఎన్నికలకు ఓటర్ల జాబితా నవీకరణ పూర్తిచేయాలి

- **వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**



నవతెలంగాణ-సుబేదారి

రానున్న ఎన్నికలకు ఓటర్ల జాబితా నవీకరణను పూర్తిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్నీ జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రతి సమాచారాన్ని అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేసి వాటి వివరాలను వారికి అందజేయాలన్నారు. అర్బన్‌ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకుతగినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నమోదు చేసుకున్న ప్రతి ఓటరుకు ఓటరు గుర్తింపుకార్డునుఅందజేయాలని సూచించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని సూచించారు.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, హనుమకొండ, పరకాల ఆర్డీవో లు రమేష్, శ్రీనివాస్, స్వీప్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్, హనుమకొండ తహశీల్దార్ విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ , ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎవిఎన్. ప్రసాదరావు, నాయబ్ తహశీల్దార్లు దేవులపల్లి రామకృష్ణ, విఠలేశ్వర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిబిరాలు : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు,సవరణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం తెలిపారు. 2024 ఫిబ్రవరి 8 వరకు నిర్వహించనున్న ఫొటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024ను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, 18 ఏళ్ల వయస్సుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు.నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 18 ఏళ్లునిండిన వారు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులు, గుర్తింపుపొందిన రాజకీయపార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలన్నారు.

బూత్‌స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, నూతన ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా తదితర సవరణల గురించి, శాసనసభ నియోజకవర్గంలోని ఒకపోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రానికి, ఇతర శాసనసభ నియోజకవర్గానికి మార్పిడి గురించి క్లెయిమ్‌లు, అభ్యంతరాల దరఖాస్తులను స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

నిట్‌లో ఘనంగా ప్రారంభమైన టెక్నోజియాన్

నవతెలంగాణ-కాజీపేట





జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్‌లో టెక్నోజియాన్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టెక్నోజియాన్ వేడుక 2024 సంవత్స రానికి మూడురోజులపాటు నిర్వహిస్తుండగా శుక్రవారం సాయంత్రం నిట్ ఆవరణలోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభించారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసచార్య, స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ, ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొఫెసర్ హరిప్రసాద్‌రెడ్డి సమక్షంలో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ ప్రొఫెసర్ వీటి.సోమశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే టెక్నోజియన్ వేడుకలు-2024 విద్యార్థులు సమన్వయంతో విజయవంతం చేయాలని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు ఒకరి నుంచి ఒకరు నూతన ఆలోచనలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. రెండు రోజులపాటు జరిగే వేడుక లర్నింగ్ ప్లేస్‌గా మారాలన్నారు. విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

మొదటిరోజు టెక్నాలజీయన్ వేడుకలలో 8 రకాల ఈవెంట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ డైనమిక్ ప్రపంచంలో విద్యార్థులకు అనుభవాన్ని అందించడానికి ట్రేడింగ్ పిట్ ఈవెంట్ ను నిర్వహించి స్టార్ట్ ట్రేడింగ్ దృశ్యాలను గమనిస్తూ మార్కెట్లో ఏవిధంగా పెట్టుబడులు పెట్టి అధిక డబ్బులు సంపాదిస్తారనే అంశాన్ని ఆధారంగా చేసుకుని నిర్వహించారు.

ఈవెంట్ పాల్గొన్న విద్యార్థులు పోటీలో అధిక డబ్బులు గెలిచిన వారిని విజేతలుగా ప్రకటించనున్నారు. సస్టైనబిలిటీ పర్యావరణాన్ని ప్రోత్సహించడానికి, విద్యార్థులు పరిశోధన కథనాలను ప్రదర్శిం చారు. సుస్థిరత అంశాలలో వివిధ అంశాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ మెషిన్ ఉపయోగించి అనుకూల డిజిటల్ ఇమేజ్‌లు రూపొందించే ఈవెంట్ అందరిని ఆకట్టుకుంది. కంప్యూటర్‌తో డిజిటల్ ఆవిష్కరణలు ఏ విధంగా తయారు చేస్తారని అంశాన్ని క్షుణ్ణంగా వివరించారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వేలేరు

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ ను టిఎస్ఆర్ ఈఐఎస్ వేలేరు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.అజయ్ కుమార్ చేతుల మీదుగా మండల కేంద్రం వేలేరులో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కార్యదర్శి డి.నవీన్ కుమార్, వేలేరు మండల అధ్యక్షులు బి సోమన్న, ప్రధానకార్యదర్శి జి.కుటుంబరావులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ నిరంతరం కృషిచేస్తోందని తెలిపారు. నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం అవ్వాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి జి. అశోక్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాలపల్లిలో పీఎం పోషణ్ సోషల్ ఆడిట్

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ఎంపీపీఎస్ శాలపల్లిని పీఎం పోషణ్ సోషల్ ఆడిట్ టీం, సెస్ అధికారి వేమూరి మల్లారెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం సందర్శించారు. సందర్శనలో మధ్యాహ్న భోజన రికార్డులను తనిఖీ చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పర్యవేక్షణాధికారులు జి.తిరుపతి, సిహెచ్.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మధ్యాహ్నభోజన కార్యక్రమ అమలుతీరు, రికార్డులపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎర్ర తిరుపతి, ఉపాధ్యాయురాలు వాణి, కార్మికురాలు యాదమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

చర్లపల్లి విద్యార్థులకు తానా ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ-నడికూడ



మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వందే విశ్వమాతరం కార్యక్రమంలో భాగంగా తానా నిర్వహించిన అమ్మా నాన్న, గురువు శతక పద్యార్చన పోటీలలో ప్రశంస పత్రాలు పొందిన విద్యా ర్థులను స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి హెచ్ఎం నూతి వేణుగోపాల స్వామి అభినందించారు. సామూహికంగా అమ్మా నాన్న, గురువు శతక పద్యార్చన పోటీలు నిర్వహించిన తానా అధ్యక్షులు శంగవరపు నిరంజన్, వందే విశ్వ మాతరం చైర్మన్ తాళ్లూరి జయశేఖర్, ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయ కర్త చిగురుమల్ల శ్రీనివాస్, గ్రూప్ సభ్యులకు హెచ్ఎం అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, భీముడిలక్ష్మి, ఎన్.సంధ్య,బాబురావు,విద్యార్థులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూర్

టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల పౌష్టికాహారాన్ని టీబీ మిత్ర కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ మండల కేంద్రంలో శుక్రవారం దాతలు పిఏ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రజిని రవీందర్ గౌడ్ లు చేతుల మీదుగా అందజేశారు. జాతీయ ఆరోగ్యమిషన్ టిబిముక్త్‌భారత్ కార్యక్రమం ఆత్మకూరు గ్రామపంచా యతీ ఆవరణలో నిర్వహించారు. ఏరుకొండ రజిని రవీందర్ గౌడ్ న్యూట్రిషన్ కిట్లను వ్యాధిగ్రస్తులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీబీ ల్యాబ్ టెక్నీషియన్ సూపర్వైజర్ వంగాల రాజేంద్రప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి వైద్యులు నరసింహారావు నరసమ్మ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాతర ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

మినీ మేడారంగా పేరుగాంచిన అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిఏర్పాట్లు చేయాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని అమ్మవారిపేట జాతర పనులను, ఎఫ్ఎస్‌టిపి నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పలు విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అమ్మవారిపేటలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తుల సౌకర్యార్థం అన్ని విధాల ఏర్పాట్లు చేయాలని, కనీస సౌకర్యాలైన మంచినీటి సరఫరా, లైటింగ్, అంతర్గత రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అమ్మవారిపేటలో కొనసాగుతున్న 150 ఎంఎల్‌డి, ఎఫ్ఎస్‌టిపి నిర్మాణ పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని బాలసముద్రం, రాంనగర్, కిషన్‌పుర, అలంకార్, యాదవనగర్, రెడ్డి కాలనీ, విద్యానగర్, వికాస్ నగర్, భవాని నగర్, వడ్డేపల్లి, ఎక్సైజ్ కాలనీ, టీచర్స్ కాలనీ, ప్రకాష్‌రెడ్డిపేట తదితర ప్రాంతాలలో అనధికారికంగా చేసిన అక్రమ నిర్మాణాల ప్రహరీ గోడలను పరిశీలించి తక్షణమే తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, ఏసీపీ శ్రీనివాసరావు, డి ఈ సంతోష్ బాబు, పలు విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన సదస్సు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్ నందు సికింద్రాబాద్ డివిజనల్ సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రైల్వే కాంట్రాక్ట్ మహిళా కార్మికులకు ఉమెన్స్ హెల్త్ అవేర్నెస్ కార్యక్రమాన్ని ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కాజీపేట సబ్ డివిజనల్ అధ్యక్షులు ఆర్. దీపిక ప్రశాంత్ కృష్ణసాయి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ డివిజనల్ సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మాలిన జైన్, ఉపాధ్యక్షులు రేష్మి గంజేలీ,ఎమ్ రాధ, కోశాధికారి సుదా, జెయింట్ సెక్రెటరీ తనుజ, హనుమకొండ నందు గల లక్ష్మీ నరసింహ ఆసుపత్రి ఎండి డాక్టర్ సంధ్యారాణి హాజరై స్త్రీల ఆరోగ్య సమస్యలు పరిష్కారాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ స్త్రీలు ఆరోగ్యరీత్యా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్లక్ష్యం వహించకుండా డాక్టర్లను సంప్రదించాలన్నారు. అనంతరం మాలిని జైన్ మాట్లాడుతూ ప్రతి స్త్రీ కుటుంబానికి మూలస్తంభం అని స్త్రీలకు చాలా ఒత్తిళ్లు ఉంటాయని వాటిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్ చాలా అవసరమని, న్యూట్రిషన్ ఫుడ్స్ తీసుకోవాలన్నారు. అనంతరం రైల్వే కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులకు న్యూట్రిషన్ ఫుడ్స్ కిట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరంజన్, వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ సంధ్య, ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కో-ఆర్డినేటర్ రాంబాబు, మహేందర్, సెక్రెటరీ దేవులప ల్లి రాఘవేందర్, జయింట్ సెక్రెటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, సభ్యులు ప్రవీణ్, రవి కిరణ్, ప్రశాంత్, రఘు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-సుబేదారి



వరంగల్ ఎయిడ్స్ కంట్రోల్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక, ముగ్గుల పోటీలలో కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ బహుమతి ప్రధానం చేశారన్నారు. ఇందుకుగాను శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన అర్చకుడు సదానందం మృతి

నవతెలంగాణ-భీమదేవరపల్లి



కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయ ముఖ్య అర్చకులు నందనం సదానందం (55) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మతి చెందారు. గత 25 ఏళ్లుగా దేవాలయ అర్చకులుగా సేవలందిస్తూ పలువురి మన్ననలు పొందారు. అర్చకులు సదానందం మతి పట్ల దేవస్థాన ఈవో కిషన్‌రావు, రిటైర్డ్ ఈవోలు సుదర్శన్‌రెడ్డి, జ్ఞాన దేవారెడ్డి, సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, దేవాలయ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు కాజీపేట రైల్వే పోలీసులు తెలిపారు. శుక్రవారం ఉదయం 3 గంటల సమయంలో రైల్వే స్టేషన్ లోని ప్లాట్‌ఫారం 1 పైన ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు, మృతుని వయసు 50-55 ఏళ్ల మధ్య ఉంటుందని, మతుడు బిలాస్ పూర్ నెంబర్ 12788 రైలులో మరణించినట్లు సమాచారమని అతడు బాసర నుండి రాజమండ్రి వరకు తీసుకున్న రైలు జనరల్ టికెట్ కలిగి ఉన్నాడన్నారు.

మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని మతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు, పూర్తి వివరాల కొరకు కాజీపేట జీఆర్పి పోలీసులను సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని 1645 సర్వే నెంబర్లలో రెండున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని సీపీఐ మండల సమితి, స్థానిక యూత్ నాయకులు శుక్రవారం సందర్శించినట్లు సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జువారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉంటే అక్కడ ఆక్రమించుకుంటున్నారని, రెవెన్యూ అధికారులు, వారి ప్రోద్బలంతో ఆక్రమించుకొని పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓటుతో గెలిచి ప్రజలను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే స్థానిక సర్పంచి పై చర్య తీసుకుని ప్రభుత్వ భూములు ఎక్కడున్నాయో గుర్తించి హద్దులు నిర్ణయించి, ఈ ప్రభుత్వం ప్రజా పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. లేని పక్షంలో ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పార్టీ భూ పోరాటం నిర్వహించి పేదలకు పంచుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్రమౌళి, ఎండి యాకుపాషా, ముసలయ్య, పెండ్యాల సమ్మయ్య, ఎండి ఖలీల్, చంటి, తాడెం కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించి పదవీ కాలం పొడిగించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్



సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి, పదవీ కాలం పొడిగించాలని మండలంలోని సర్పంచులు శుక్రవారం కలెక్టర్ శివలింగయ్య, ఎంపీఓ సుమన్, డిపిఓకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనందున సర్పంచ్ ఎలక్షన్‌లు అయ్యేవరకు సర్పంచ్‌లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సొంటి రెడ్డి సంపత్ రెడ్డి, మంద మల్లయ్య, జయపాల్ రెడ్డి, పర్విన్ రెడ్డి, మేడిపల్లి రాజేశ్వరి శ్రీనివాస్, పార్వతి రవి, పొన్నాల జ్యోతి నాగరాజు, సర్పంచులు పాల్గొన్నారు.



ఈ-టీడీఎస్ పై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

- ఆదాయపు పన్ను సంయుక్త కమిషనర్ టి.మహేంద్ర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆదాయపు పన్ను చెల్లింపుల విషయంలో అధికారులు కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సుహాసిని, ఆదాయ పన్ను సంయుక్త కమిషనర్ టి.మహేంద్ర అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకు ఆదాయపన్ను శాఖ ఆధ్వర్యంలో ఇ-టీడీఎస్ ఫైలింగ్, టాక్స్ చెల్లింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర మాట్లాడుతూ టీడీఎస్ పై, ఆదాయపన్ను చెల్లింపులపై ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికారులకు ఆదాయ పనులు చెల్లింపు త్రైమాసిక, వార్షిక రిటర్న్ దాఖలుపై కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను శాఖ జిల్లా ఇన్చార్జి అధికారి మాధవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అధికారులు పాటించవలసిన నియమాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. టీడీఎస్ క్వార్టర్లీ స్టేట్మెంట్ సమయానికి ఫైల్ చేయాలని సూచించారు. లేదంటే రూ.200 ఫైన్ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానాధికారి నర్సింహారెడ్డి, ఏటీవో రాజేంద్ర కుమార్, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ గీత, ఎస్టిఓ శ్రీనివాస్, వీరేందర్, జిల్లాలోని వివిధ శాఖల డిడిఓలతోపాటు ట్రెజరీ, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం పూర్వ విద్యార్థి ఎడ్ల నరసయ్య రిటైర్డ్ ప్రిన్సిపల్ భార్య మంగతాయారు జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పదవీ విరమణ చేసిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్లు గొడిశాల ఆనందం, కంచర్ల చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి నేను ఉన్నత స్థాయి ఎదిగానని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి ప్రోత్సాహంగా ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నానని,అందులో భాగంగా ఐదు వేల రూపాయలు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఆటల పోటీలకు బహుమతులు ప్రధానం చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారోజు మల్లికార్జున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కళ్లెం పాఠశాలలో...

మండలంలోని కళ్లెంగ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత మబ్బు పరశురాం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మబ్బు పరశురాం మాట్లాడుతూ నేను చదివిన పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం బాధ్యతగా భావిస్తున్నానని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యద్వారానే గౌరవం లభిస్తుందని, మీరందరూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, మబ్బు కన్నయ్య, మబ్బు కరుణాకర్, నక్కీర్త మహేష్, క్రాంతి కుమార్, అశోక్, కరుణాకర్, నగేష్, నవీన్, కన్నీ, అనిల్, చందు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని కుందారం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త వల్లల నరేష్ ప్రమాదంలో మృతి చెందగా స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగాపురం ఇందిరా ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ ఇంచార్జ్ బూడిద సదానందం గౌడ్ మృత దేహానికి పూలమాలవేసి నరేష్ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శికిసరా దిలీప్ రెడ్డి, యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ బస్వగాని అనిల్ గౌడ్, ఎంపీటీసీ రజిత ఉపేందర్, సీనియర్ నాయకులు దేమెర నాగరాజు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నర్సింగ రమేష్, బత్తిని అశోక్, యూత్ నాయకులు బండ రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పాలమాకుల అబ్బ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కుమ్మరి కుంట్ల మౌనేందర్

నవతెలంగాణ-నెల్లికుదురు



రాజుల కొత్తపల్లి గ్రామంలో మృతి చెందిన నాయి బ్రాహ్మణుడు ఎలకంటి మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల మౌనేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజుల కొత్తపల్లి గ్రామంలో మృతి చెందిన ఏలకంటి మల్లయ్య మృత దేహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ వృత్తిలో నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డునపడిందని, ఆ కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోయిందన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మృతి చెందిన కుటుంబానికి ప్రతీ ఒక్కరు అండగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మస్కాపురి జన్నయ్య, వెలకంటి గణేష్, మస్కాపూరి రమేష్, నిలిగొండ పరమేష్, ఎర్నాకి భిక్షం, ఎలకంటి రమేష్, అశోక్, నాగవెల్లి వీరస్వామి, నిమ్మకంటి యాకయ్య, నిమ్మకంటి శంకర్, మల్యాల ఉపేందర్, ఎడ్ల రమేష్, పిల్లలమర్రి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి

- జనగామ ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ



ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్య సేవలను అందించవలసిన అవసరం ఉందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మికంగా విజిట్ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలోని రోగులను వారి సౌకర్యాలు వారికి అందుతున్న వైద్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఆస్పత్రిలోని సమస్యలను, సౌకర్యాలు, పరికరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యం కోసం పేద మధ్యతరగతి ప్రజలు అధిక సంఖ్యలో వస్తారన్నారు. వారికి మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.గత ఆరు సంవత్సరాలుగా ఆసుపత్రిలో పనిచేయని సిటీ స్కాన్ రిపేర్ చేయించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా మరింత మంది డాక్టర్ల సంఖ్య పెరిగింది అన్నారు. ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు తెప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.



ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రేమలతా రెడ్డి, బండ పద్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ, డాక్టర్లు సుగుణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మహిళలు అన్నిరంగాల్లో ముందుకు వెళుతున్నారని, మహిళల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన సాగిస్తుందని, ప్రభుత్వ పథకాలను అమలు చేస్తుందని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో బడికె ఇందిర అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి మహిళల అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందన్నారు. మహిళలు, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ నీలం పద్మ, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి పుష్పారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మహిళలు మరింత ముందుకెళ్లాలని, కాంగ్రెస్ అమలు చేసే పథకాలను ప్రతీ ఇంటికి చేరే విధంగా మహిళా కమిటీలు పని చేయాలని సూచించారు. మహిళా కాంగ్రెస్ కమిటీల వల్ల ప్రతీ ఇంటికి ప్రతీ మహిళకు న్యాయంగా అన్ని పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. ప్రతీ గ్రామంలో, మండలాల్లో మహిళా కాంగ్రెస్ కమిటీలన్నీ పూర్తిస్థాయిలో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, జనగామ మండలాధ్యక్షురాలు కాముని జయ, రఘునాథపల్లి మండలాధ్యక్షురాలు పేరిని ఉష, లింగాలగణపురం అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మాలతి రెడ్డి, పాలకుర్తి మండలం మహిళా అధ్యక్షురాలు మనమ్మ, స్టేషన్‌ఘన్పూర్ అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, గాడిపల్లి సక్కుబాయి, చెన్నూరు విజయలక్ష్మి, ఎండి మున్ని బేగం, ప్రమీల, కూకట్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని జెడ్పీఎస్ బాలుర హైస్కూల్లో పీఆర్టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీఎస్ బాలుర పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్,గూడూరు మండల ఎంఎన్ఓ చీర బిక్షపతి, పీఆర్టీయూ మండలాధ్యక్షులు ఊక లక్ష్మయ్య,మండల జనరల్ సెక్రెటరీ మండల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి చింత బాలయ్య, జిల్లా పరిషత్ అయోధ్యపురం పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ రవికుమార్, జిల్లా పరిషత్ మచ్చర్ల పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ మంగీలాల్, గూడూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ సుజాత,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నమల్వార్, వాంకుడోత్ రాముడు, పగడయ్య, వేణు, వాంకుడోత్ గోపీనాథ్, రవిచంద్ర, స్వామి, అనిల్, సంపత్ రావు, యాకూబ్, సునీత, కొండమ్మ పాల్గొన్నారు.

కొత్త ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇప్ప రాంరెడ్డి, దివాకర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ



పరిపాలనా బాధ్యతలను చేపట్టిన నూతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇప్ప రాంరెడ్డి, వి.దివాకర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా విద్యా కార్యాలయంలో జిల్లా విద్యా శాఖాధికారి కె.రాము సమక్షంలో నూతన సంవత్సరం 2024 డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటగా విద్యారంగంతో సంబంధమున్న మేధావులు, అధికారులతో పాటు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యరంగాన్ని సమీక్షించాలన్నారు. సమస్యల సుడిగుండంలో చిక్కిన ప్రభుత్వ విద్యారంగాన్ని నూతన ప్రభుత్వం గాడిన పెట్టాలన్నారు. డీఎస్సీని నిర్వహించి తరగతికో ఉపాధ్యాయుడు ఉండేలా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలన్నారు. విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్లో నిధుల కేటాయింపును పెంచాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపక జ్వాల సంపాదకవర్గ సభ్యురాలు జి.కళావతి, జిల్లా కమిటీ సభ్యులు చొక్కయ్య శ్రీనివాసాచారి, మండల నాయకులు నాగేందర్, అప్సర్, యం.ఆంజనేయులు జిల్లా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని జగన్ నాయకులకు గూడెం గ్రామంలో వెనక విష్ణు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని జగన్‌నాయకులగూడెం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సాలం సాగర్, కోరం రమేష్, తాటి శ్రీను, వెనక వెంకటేశ్వర్లు, మైతే నాయక్ బాలు నాయక్, పాపాసింగ్ పెనక, వెంకటేష్, పెనక కాంతారవు, ఈసం యాకయ్య పూణే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు వెంకన్న, శేఖర్ - నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర



ఐక్య ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కారమవుతాయనిటీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న, జిల్లా సీనియర్ నాయకులు గుర్రం శేఖర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ ప్రధానోపాధ్యాయుడు బుదారపు శ్రీనివాస్ చేతుల మీదుగా టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా తక్షణమే నూతన పీఆర్సీ ప్రకటించాలన్నారు. జీవో నెంబర్ 317 సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు, డీఏ చెల్లింపులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోట జనార్ధన్, ప్రధాన కార్యదర్శి ధర్మారపు రమేష్, కోశాధికారి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు రాయలు, ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, యాకన్న, విజయ్ కుమార్, వెంకన్న, షౌకత్ అలీ, గౌరీ శంకర్, కవిరాజు, ప్రదీప్, రాజేష్ పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు, బట్టల పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో యాచకులకు, పేదవారికి, వికలాంగులకు దుప్పట్లు, బట్టలు, పండ్లను శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక బాధావత్ గణేష్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేశారు. ప్రతీ ఒక్కరు తమ పుట్టినరోజు తమకు వచ్చిన ఆలోచనలో నిరుపేదలకు సాటి మనుషులకు సహాయం చేయడం అలవర్చుకోవాలని పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి విజయ వెంకటేష్‌లు పేర్కొన్నారు. ఈ రీతిగా సేవకు సహాయ కార్యక్రమాలు చేసిన బాదావత్ గణేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ నజ్జు, హర్షిత్ బనిశెట్టి సత్యనారాయణ, హరి, గఫార్, సారంగం తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిల్స్ వితరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో కేసముద్రం పాఠశాల ఉపాధ్యాయులు వనపర్తి అశోక్ కుమార్తె భవానీ జన్మదినాన్ని విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ జన్మదినాన్ని పురస్కరించుకొని వారు రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు అందరికి వాటర్ బాటిల్స్ బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ వారి కుమార్తె జన్మదిన వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, శ్రీనివాస్, ఓమ సంతోష్, రాజ్ కుమార్, సరిత పాల్గొన్నారు.



సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం...

త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు

నవతెలంగాణ-మహబూబాబాద్



అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం త్వరగా కోలుకోవాలని సీపీఎం నాయకులు చీపిరి యాకన్న టీం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.శుక్రవారం మానుకోటలోని కొత్త కలెక్టర్ కార్యాలయం వెనుక భాగంలోని గుడిసె వాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడని, ఖమ్మం ఎమ్మెల్యేగా, ఎంపీగా,మహాప్రస్థానం రథసారథిగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనేక వేల కిలోమీటర్లు నడిచిన అలాంటి మహా నాయకునికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కాలనీవాసులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తమ్మినేని వీరభద్రం లాంటి మహా నాయకులు ఉన్నంతకాలం పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని, అలాంటి మహానేతకు ఎలాంటి హాని జరగకుండా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ గోపి సునీత, భూతం వెంకన్న, భూతం సంపత్, తురపాటి మంగమ్మ, తురపాటి కేశవులు, నరకోటి యాదమ్మ,రాచకొండ పోలమ్మ, జెర్రిపోతుల శాంతమ్మ, జిన్నే రమణ, ఎండి హైమద్ తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభించాలి : ఆలోజీ నాయక్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

నిరుపేద కుటుంబంలో పుట్టిన ఇస్లావత్ ఆలోజీ నాయక్ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ పాఠశాల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించాడు.నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించాడు. తన లాగా పల్లెటూర్లో ఆర్థిక సమస్యలు వెంటాడుతున్న చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని పతకం సాధించే దిశగా రూపొందిస్తానని, తను పడ్డ కష్టం వేరే వాళ్లకు రాకూడదని ఆలోజీ సొంతంగా కోచ్ అకాడమీ ఏర్పాటు చేయాలని మీడియా సమావేశంలో కోరారు. దాతలు ముందుకు వచ్చి అకాడమీకి అవసరమైన భూమి, సామగ్రిని సహాయం చేయాలని ఆలోజీ దాతలను విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాభివృద్ధి స్థలాన్ని కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన గ్రామ అభివృద్ధి స్థలాన్ని కాపాడుకోవడానికి సహకరించి, స్వార్థపరుల కుట్రల నుండి ఆ స్థలాన్ని కాపాడాలని కోరుతూ శుక్రవారం మండల అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అఖిల పక్ష పార్టీల నాయకులు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, సిఎంసీ స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు గౌని ఐలయ్య, సీపీఎం మండల కార్యాదర్శి నంబూరి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంబాల ముసలయ్య, నాయిని శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి, ఏనుగుల ఐలయ్య, సీపీఐ నాయకులు బిందెల కళింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-గార్ల

మండలంలోని పెద్ద కిష్టాపురం, పుల్లూరు ఎంపిటీసిలు అశోత్ ఫరేంగస్, బానోత్ మంజుల శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ నిరంతరం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు యం.సురేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి బట్టు నాగరాజు, జిల్లా, మండల నాయకులు రావూరి వెంకట్రామయ్య, గుండా వెంకటరెడ్డి, బి.నాగేశ్వరరావు, బి.హతిరాం, బి.రవి, చాంద్‌మాల్, సుందర్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు లేవు..!



- మండలాధ్యక్షుడు కంబాల ముసలయ్య

నవతెలంగాణ-బయ్యారం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌లో చేరికలు లేవని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంబాల ముసలయ్య అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో కొత్తగా కాంగ్రెస్‌లో చేరికలు లేవని, టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పది సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడి పని చేసిన వ్యక్తులతో పని చేయించు కోవాలని, అంతే తప్ప కొత్తగా ఎవరిని పార్టీలోకి చేర్చుకునేది లేదని స్పష్టం చేశారని తెలిపారు. గత దశాబ్ద కాలం నుండి కాంగ్రెస్ కోసం పార్టీయే ప్రాణంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ఆర్థికంగా, మానసికంగా, నష్టపోయిన కార్యకర్తలకు న్యాయం చేయాలని లక్ష్యంతో టీపీసీసీ అధ్యక్షులు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలు కాంగ్రెస్ పై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని వారి నమ్మకాలను వమ్ము చేయకుండా నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు చేరే విధంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అందుబాటులో వుండాలని కోరారు.



కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు

కల్లుగీత కార్మిక సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న, తొర్రూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్లమాస శ్రీనివాస్, ధీకొండ మధు, మెరుగు మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు భూపతి వీరన్న, గట్టు రామన్న, మండల కమిటీ సభ్యులు ఎల్లా గౌడ్, బుచ్చిబాబు, పంజాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో దరఖాస్తులు చేసుకోవాలి



- తొర్రూరు మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ వనజ

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల అండ్ జూనియర్ కళాశాలలో 2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఈనెల18 నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వనజ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వచ్చే నెల ఫిబ్రవరి 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ముస్లిం, క్రైస్తవులు, పార్సీలు,జైనులు, సిక్కులు, బౌద్ధులతో సహా నాన్ మైనార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐదో తరగతిలో, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలోనూ అడ్మిషన్ తీసుకోవచ్చని తెలిపారు. 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ముందుగా వచ్చిన ముస్లింలకు అవకాశం ఉంటుందని, 6, 7, 8 తరగతులు ఖాళీలు ఉంటేనే మొదట దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు కేటాయిస్తారని, ఇంటర్ ఫస్టియర్ జనరల్ ఎంపీసీ, బైపీసీలలో పదవ తరగతిలో మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారన్నారు. నాన్ మైనార్టీ కోటాలలో లక్కీ డిఫ్ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. www:tmreistelangana.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 7995057928 సంప్రదించాలని ఆమె కోరారు.



లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం లయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు అభినందనీయమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శుక్రవారం హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కట్యూరి శ్రీనివాస్ దాతగా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 19 రోజులుగా అన్నదానం చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, పాస్ట్ జడ్ సీ యర్నం శ్రీరాములు, కోశాధికారి శామకూరి నర్సయ్య, చింతా కరుణాకర్, లక్కాకుల సత్యనారాయణ, తాళ్ళపల్లి రాజు, కొడకండ్ల ప్రభాకర్, మారం సమ్మి రెడ్డి, మడిపెద్ది వెంకటేష్, దడువాయి సంఘం నాయకులు ఎర్రంశెట్టి అశోక్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-తొర్రూరు

వడ్డేకొత్తపల్లి సబ్‌స్టేషన్ 220 కేవీలో వార్షిక మరమత్తుల నేపథ్యంలో శనివారం పెద్దవంగర మండలాల పరిధిలోని తొర్రూరు ఖానాపురం చెర్లపాలెం హరిపురాల పోచంపల్లి నాంచారి మడూరు 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండదని డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఒకటే కొత్తపల్లి చిన్న బంగారం బొమ్మకల్ సబ్ స్టేషన్లలో మధ్యాహ్న 12 గంటల నుండి మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని యోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సమిష్టి కృషితో అభివృద్ధి చేద్దాం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

అందరి సమిష్టి కృషితోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచే దిశగా అభివృద్ధి చేసుకుందామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో తొర్రూరు కాంగ్రెస్ మండల స్థాయి ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నాయకులందరి సమిష్టి కృషితో పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేసామని, తొర్రూరు మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రధాన సమస్యలను గుర్తించి తమకు తెలియజేయాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి సమిష్టిగా పని చేద్దామన్నారు. ఏ ఒక్కరు కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా, లబ్ధిదారులందరికి, ప్రజాపాలనలో దరఖాస్తు చేస్తున్న ప్రతీ అర్హునికి ఆరు గ్యారెంటీలు అందేలా ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. నిరుద్యోగాన్ని తరిమికొట్టడమే ప్రధాన లక్ష్యంగా తమ సొంత నిధులతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, యువతీ, యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ తమ మీద ఉన్న నమ్మకంతో గెలిపించారని, వారి ఆకాంక్షలను వమ్ము చేయకుండా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, మండలాధ్యక్షులు సుంచు సంతోష్, అధ్యక్షులు సోమ రాజశేఖర్, నాయకులు మేకల కుమార్, శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిశీలిస్తాం

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్ జాబితాలో పెండింగ్ దరఖాస్తుల పరిశీలన చేపట్టామని, త్వరితగతిన పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ నివేదించారు. శుక్రవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుండి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్ ఎలక్షన్ కమిషనర్లు లోకేష్ కుమార్ సర్ఫరాజులతో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటర్ల జాబితా పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాలో జిల్లాలో ఉన్న పెండింగ్‌లో ఉన్న 4336 దరఖాస్తులను తక్షణం పరిశీలన చేపట్టి పరిష్కరిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శింపజేసి పరిష్కారం చేపడతామన్నారు. అలాగే జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహిస్తామని గెలుపొందిన వారికి బహుమతులు అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజు మాట్లాడుతూ అత్యధికంగా ఓటు హక్కు ఉపయోగించుకున్న వృద్ధులను ఘనంగా సన్మానించుకోవాలని అదే విధంగా యువ ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్ ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, పంచాయతీ అధికారి హరిప్రసాద్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలి...


పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో మంజూరైన నిధులు చేపట్టిన పనులను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ చెత్త సేకరణ కార్యక్రమం నిరంతరంగా కొనసాగాలని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వం మంజూరు పనులను స్వయంగా పర్యవేక్షిస్తానని అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పనితీరును తెలియజేయాలన్నారు. అదేవిధంగా పూర్తైన పనులపై నివేదిక అందించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్‌డివో అలివేలు, నరసింహారావు, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, హౌసింగ్, మిషన్ భగీరథ జాతీయ రహదారులు రోడ్లు భవనాలు పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల


ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య చేతుల మీదుగా టిఎస్ యూటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను స్థానిక గ్రంథాలయంలో యూటిఎఫ్ నాయకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగ సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ ఉపాధ్యాయులకు అండగా యూటిఎఫ్ నిలుస్తుందన్నారు. ప్రభుత్వ విద్య రంగాన్ని బలోపేతం కోసం సమిష్టి గా కృషి చేద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భద్రు నాయక్, మండల అధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్, నాయకులు షరీఫ్, వై.ఎల్లయ్య, టీ.తులసిదాస్, జి.వెంకట్ రామ్, ఎండి అబ్దుల్ ఖదీర్, వి.విజయ, బి.పార్వతి, ఈ.బాయమ్మ, పి.విజయ, పి.సుశీల తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులకు ఆశీర్వచనాలు...

మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హల్‌లో శుక్రవారం జరిగిన స్థానిక రిపోర్టర్ షేక్ బుడాన్ కుమార్తె వివాహానికి హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. జీవితంలో వివాహ బంధం అనేది ముఖ్యమైన ఘట్టం అని కష్ట, సుఖాలలో ఒక్కరికీ ఒక్కరూ తోడుగా ఉంటూ ఆదర్శ దంపతులుగా జీవించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, ఎంపిటీసీ బట్టు నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బి.నాగేశ్వరరావు, చాంద్ మాల్ తదితరులు ఉన్నారు.

టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవీందర్



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో జరిగిన టిఎస్ టీటీఎఫ్ జిల్లా బాడీ మీటింగ్‌లో టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోత్ రవీందర్ నాయక్‌ను రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ తనను ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ఉపాధ్యాయ సమస్యల పై పోరాటం చేస్తామని తెలియజేస్తూ తనకు సహకరించిన మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ మతోన్మాద కార్మిక, కర్షక విధానాలపై...

ఉధృతమైన పోరు నిర్వహించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ



నవతెలంగాణ-జనగామ

బీజేపీ మతోన్మాద కార్మిక, కర్షక విధానాలపై ఉధృతమైన పోరు నిర్వహించాలని ప్రజా సంఘాల జిల్లా సదస్సులో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ అన్నారు. తెలంగాణ రైతు సంఘం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం జిల్లా సదస్సు ఆయా సంఘాల జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య సింగారపు రమేష్ బోట్ల శ్రీనివాస్ అధ్యక్షతన ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రమ మాట్లాడుతూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ గత పది సంవత్సరాల్లో అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాలా తీసిందన్నారు. ప్రజలసంపద అంబానీ,అధాని వంటి కార్పొరేట్ శక్తులకు అక్రమం గా అప్పనంగా కట్టబెట్టిందన్నారు. దేశానికి తిండి పెట్టే రైతాంగం పట్ల అనేక భా రాలు మోపిందన్నారు. రైతాంగ ఉద్యమాలకు తలోగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26 నుండి ఫిబ్రవరి 16వరకు వివిధ రూపాల్లో కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి దేశ ప్రజానీకానికి వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగడతామన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ద్వారానే దేశ రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకోగలమన్నారు. సీఐటీయూ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రా జు భూక్య చందు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో రెండు కోట్ల ఉద్యోగాల ఊసే లేదని నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందని మహిళలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందని, బీజేపీ చేస్తున్న ఈ విధా నాలపై పెద్ద ఎత్తున చైతన్యం చేసి ప్రజలందరినీ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని బొందపెట్టే వరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొత్కనూరి ఉపేందర్, చుంచు విజేందర్, కొడెపాక యాకయ్య, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, జోగుప్రకాష్,రామవాత్ మీట్యా నాయక్, గంగపురం మహేందర్, సోమసత్యం రవీందర్ రెడ్డి, రామచోక్యం బొట్టు శివ, అజ్మీర సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల

45 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్క భవన నిర్మాణ కార్మికుడికి 4వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల కూలీ ధరలు పెంచాలని తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె శుక్రవారం 6వ రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలో అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీ చాలని కూలీ ధరలతో నిత్యం అడ్డాల మీదకు వచ్చి కుటుంబాలను పోషించుకుంటున్నారని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ ధరలు పెంచాలని, కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, మేస్త్రిలు శ్రీను, మౌలానా, వీరయ్య సత్యం, లల్లు, వెంకన్న, రవీందర్ బి.వెంకన్న, సత్తి, ఎల్లయ్య మాధవరావు, నాగేశ్వరరావు, లాలు, ఏసు, యాదగిరి, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి

- అదనపు కలెక్టర్ డేవిడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని స్వీకరిస్తున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్‌లపై రెవెన్యూ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు కల్పించేందుకు ఫామ్-18 ద్వారా స్వీకరించడం జరుగుతుందని ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా అందజేయ వచ్చునన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు డిగ్రీ ఉత్తీర్ణత కావలసి ఉందని, రెవెన్యూ అధికారులు దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పరిశీలన చేయాలని ఆధార్ కార్డు లేకపోయినా ఫోటో తీసుకోవాలన్నారు. జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని వృద్ధ ఓటర్లను సన్మానించాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, డోర్నకల్ ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, 18 మండలాల తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ప్రతీ విద్యార్థి సైన్స్ పై అవగాహన కలిగి ఉండాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు, కేసముద్రం మండలాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక (జేవీవీ)మండల కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికను కల్వల జిల్లా పరిషత్ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించ డానికి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చెకుముకి పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. 8,9,10వ తరగతి విద్యార్థులకు చెకుముకి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష పాఠశాల స్థాయిలో జనవరి 22న, మండల స్థాయిలో జనవరి 27న, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 3న, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 9,10,11 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండారు నరేందర్, బాధ్యులు గనే యాదగిరి, డా.చంద్రశేఖర్, నరసింహరాజు, మోహనకృష్ణ, కున శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలను జోన్‌లుగా చేయాలి

- పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్

నవతెలంగాణ-మహబూబాబాద్

గతంలో ప్రభుత్వాల నిరంకుశ వైఖరి ఆలోచనలతో ఉద్యోగుల పాలిట శాపంగా మారిన 317 జీవో పరిష్కారం కావాలంటే రాష్ట్రంలోని ప్రతీ ఉమ్మడి జిల్లాలను జోన్లుగా ఏర్పాటు చేయాలని లేదా పూర్తిగా రద్దు చేయాలని అసలు పుట్టిన జిల్లాను వదిలి వేరే జిల్లాలో ఉద్యోగం చేస్తే అది స్థానికత ఎలా అవుతుందని..? పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ విమర్శించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణలో ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అని నిరూపించుకోవాలంటే కాలయాపన చేయకుండా పెండిగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కించాలని, ప్రభుత్వం భవిష్యత్‌లో జిల్లాల కుదింపు ఆలోచన ఉంది కాబట్టి ఉమ్మడి జిల్లాలను జోన్‌లుగా ఏర్పాటు చేసినట్లైయితే ఉద్యోగులు సమస్యలు అయిన స్పౌజ్ లాంటి అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా ఉద్యోగ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం ముఖ్య మంత్రి కృషి చేయాలన్నారు.

ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు చేయూత



నవతెలంగాణ-మరిపెడ

నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న టాలెంటెడ్ విద్యార్థులకు చేయూత అందిస్తున్నట్లు ఫౌండేషన్ బ్రాండ్ అంబాసిడర్ మౌంటైనీర్ భూక్య యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో వెలుబడే గురుకుల, కాలేజీ ఎంట్రాన్స్ పరీక్షలు, నవోదయ, సైనిక్, మిలిటరీ స్కూల్, ఏకలవ్య, టీజి సెట్, మోడల్ స్కూల్, ఇంటర్ సిఓఇ, పాలీసెట్, వివిధ పరీక్షలకు ఫౌండేషన్ మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ తరుపున అప్లికేషన్ పేమెంట్ చేయడం, స్టడీ మెటీరియల్స్ పంపిణీ, ఫౌండేషన్ డిజిటల్ లైబ్రరీ యాక్సెస్, మెంటార్షిప్ వంటి చారిటీ కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న టాలెంటెడ్ విద్యార్థులకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఫౌండేషన్ నెంబర్ 7892782387ను సంప్రదించాలని కోరారు. పేద విద్యార్థులు స్కూలింగ్ నుంచి జాబ్‌లో స్థిరపడే వరకు తగిన గైడెన్స్, చేయూత ఇవ్వడానికి, ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జై విజ్ఞాన్, జై భారత్ అనే నినాదంతో ఫౌండేషన్ ముందుకు వెళ్తున్నట్లు మౌంటైనీర్ భూక్య యశ్వంత్ తెలిపారు.

టీఎస్ టీటీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-బయ్యారం

మండలకేంద్రంలోని యుపిఎస్ రంగాపురం పాఠశాలలో టీఎస్ టిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎం. భద్రు నాయక్, ప్రధాన కార్యదర్శిగా జి. భాస్కర్ నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ధర్మ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిచ్చ నాయక్, ఉపాధ్యక్షులుగా రవీందర్ నాయక్, భోజ్యా నాయక్, జిల్లా కార్యదర్శులుగా నాగేశ్వరరావు, రామా, వెంకన్న, శంకర్, జిల్లా కౌన్సిలర్‌గా బోడ భాస్కర్, శ్రీను, మహిళా ఉపాధ్యక్షులుగా తారాబాయి, కోశాధికారిగా మూడు బాలాజీ, జిల్లా ఐటీడీఏ శాఖ కార్యదర్శిగా జె.కిషన్‌లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్ పలు ఉపాధ్యాయ సమస్యల పై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ, ఎన్నిక పరిశీలికులుగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ నాయక్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

21, 22న మండల స్థాయి షటిల్ టోర్నమెంట్

నవతెలంగాణ-గార్ల

అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామంలో ఈ నెల 21,22వ తేదీలలో మండల స్థాయి షటిల్ టోర్నమెంట్(డబుల్స్) నిర్వహించనున్నట్లు నిర్వహకులు భూక్య హరిప్రసాద్, ధారావత్ భీమ్ సింగ్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 100 రూపాయల ఎంట్రీ ఫీజుతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ పోటీలలో గెలుపొందిన టీంకు ప్రథమ బహుమతి 5016 రూపాయలు, ద్వితీయ బహుమతి 3016 రూపాయలు, తృతీయ బహుమతి 2016 రూపాయలను అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు ప్రశాంత్ సెల్ 9505058536, లక్ష్మణ్ సెల్ 7995755395, సునీల్ సెల్ 8688032058లను సంప్రదించాలని కోరారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో శుక్రవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ సైన్స్ సంబరాల పోస్టర్‌ను జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ గొర్రె విజయ భాస్కర్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగళి విజయపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 22న పాఠశాలస్థాయిలో, 27న మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 న జిల్లాస్థాయిలో, 9,10,11న రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు 8,9,10వ తరగతి విద్యార్థులను పాల్గొనేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి

18 ఏండ్లు నిండిన వారందరికి చోటు కల్పిస్తూ ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు ధృవీకరణ, ఓటర్ జాబితా తయారీ, తదితర అంశాలపై శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఓటర్ల నమోదుకు 1 జనవరి 2024 ప్రామాణికంగా తీసుకుని ఓటరు జాబితా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న ఓటరు నమోదు దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ఓటరు జాబితాలో మరణించిన ఓటర్ల వివరాలు తొలగింపు, పొరపాట్లు ఉంటే పూర్తి స్థాయిలో సవరించాలని ఆదేశించారు. 6 జనవరి 2024న విడుదల చేసిన ముసాయదా ఓటరు జాబితాపై ప్రజల నుంచి 22 వరకు అభ్యంతరాలను స్వీకరించాలని, ఫిబ్రవరి 2 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. ఫిబ్రవరి 8 తుది ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. నూతనంగా ఓటు హక్కు పొందుతున్న వారి జాబితా ప్రత్యేకంగా రూపొందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని అన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా, అడ్రస్‌ను, పోలింగ్ కేంద్రాల జీఐఎస్ ద్వారా క్యాప్చరింగ్, ప్రత్యామ్నాయ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జాబితా చేపట్టిన సమాచారాన్ని పరిశీలించాలని ఆదేశించారు. జనవరి 20, 21 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి దరఖాస్తులు తీసుకుంటారని అన్నారు. ఈ అవకాశం అర్హులు వినియోగించుకునేలా ప్రచారం కల్పించాలని సూచించారు. ఆర్డీఓ రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ అంశంపై మెడికల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్పీ హాజరై మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమన్నారు. మాదక ద్రవ్యాలు దేశ శక్తిని, యువతను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ సమాజ మనుగడకు, యువత జీవితానికి వినా శనకారి అన్నారు. దీన్ని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని పేర్కొన్నారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ రవాణా, వినియోగంపై పటిష్ట నిఘా పెట్టినట్లు వెల్లడించారు. మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్ చైర్ పర్సన్‌గా ఏడుగురు సభ్యులతో కూడిన యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేశామని అనానరు. డ్రగ్స్ వినియోగం, రవాణా నిరోధానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రాజు దేవ్ డే, భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు, వైస్ ప్రిన్సిపల్ కే. రాజేశం, డాక్టర్ వందన, చిట్యాల సిఐ వేణు చందర్, ఘనపురం ఎస్ఐ సాంబమూర్తి, మెడికల్ కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు: సీఐ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మద్యం సేవించి వాహనాలు నడపొద్దని చిట్యాల సీఐ వేణు చందర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని పెద్దవాగు బ్రిడ్జి వద్ద స్థానిక ఎస్సై మాధవ్‌గౌడ్‌తో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. బాలలకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలన్నారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'ఆపదలో.. ఆదివాసీ బిడ్డ'

- ఆదుకోవాలని కుటుంబీకుల వేడుకోలు

నవతెలంగాణ -మహాముత్తారం



లివర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతూ శరీరం నశించి చావుకు అతి దగ్గరగా ఉన్న ఓ నిరుపేద ఆదివాసీ కుటుంబ యజమాని సింగంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి బిడ్డ బంధం రవిని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మహా ముత్తారం మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన బంధం రవి గత కొన్ని రోజుల నుండి ఆరోగ్యం బాగా లేదు. కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత ఆ నిరుపేద కుటుంబానికి లేదు. ఇలాంటి దీనపరిస్థితిలో ఆ కుటుంబం దాతల సాయం కోసం ఎదురు చూస్తోంది. రెక్కాడితే కానీ డొక్కాడని దైన్యం తమదని, కూలి నాలి పని చేసి కుటుంబానికి పోషిస్తున్నానని బాధితుడి భార్య రజిత పేర్కొంది. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. సొంత ఇల్లు లేని పరిస్థితి. వైద్యం కోసం దాతలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నేతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహాయం చేయాలని వేడుకుంటున్నారు. దాతలు 8247820867-9390566793లో సంప్రదించాలని కోరారు.







ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్స్ సమ్మేళనం

- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం జాతరలో ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్స్ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక అభివద్ధిశాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు టెక్స్టైల్ మంత్రిత్వశాఖ డెవలప్‌మెంట్ అరుణ్‌కుమార్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి మేడారం లోని ట్రైబల్ మ్యూజియం, హరిత హెూటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. మేడారంలో జరగబోయే సమ్మక్క-సారమ్మ వనదేవతల మహా జాతరలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్స్ సమ్మేళనం, ప్రదర్శన చేపడతారని అన్నారు. ాతర సమయంలో దేశవ్యాప్తంగా 20మంది ట్రైబల్ కళాకారులు సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి వాటిని అమ్మకాలకు పెడతారని తెలిపారు. సెంట్రల్ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో థీమ్ పెవిలియం ఏర్పాటు చేస్తామని, దీనిలో దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన సాంప్రదాయ సంస్కృతుల కళాఖండాలను ప్రదర్శించనున్నట్టు తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మేడారం జాతరలో ఏర్పాటు చేయబోయే గిరిజన కళాకత సమ్మేళనానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే గిరిజన కళాకారుల కోసం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం టెక్స్టైల్స్ మంత్రి శాఖ డైరెక్టర్ అరుణ్ వనదేవతలను దర్శించుకున్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడారం లోని జంపన్న వాగు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి కలెక్టర్ మాట్లాడారు. జాతర సమయం దగ్గర పడుతున్నందున ముందస్తుగా మొక్కులు చెల్లించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో పుణ్య స్నానాలను ఆచరిస్తారని, ఎప్పటికప్పుడు నిరంతరం పారిశుధ్య పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మరుగుదొడ్లు, మూత్ర శాలలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.

మేడారం మీడియా సెంటర్‌ను పరిశీలన


ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరైన మేడారం మహా జాతర కు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించి పరిశీలించారు. జాతర కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలలా తెలియజేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కవరేజ్‌కు వచ్చే జర్నలిస్ట్ లకు ఎప్పటి కప్పుడు వార్తలు పంపుట లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సదుపాయాల తో మీడియా సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని, భవనంలో చేయవలసిన మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించా లని అధికారులను ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఎండోమెంట్ నిర్వహణ అధికారి రాజేందర్, ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, డీపీఓ వెంకయ్య, ఐటీడీఏ ఎస్ఓ రాజ్‌కుమార్, ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, డీపీఆర్ఓ రఫీక్, తదితరులు ఉన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ రావు

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని రోడ్ల అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. శుక్రవారం హైదరాబాద్ సెక్రటేరియట్ లోని మంత్రి సీతక్క ఛాంబర్‌లో ఎమ్మెల్యే గండ్ర మర్యాద



పూర్వకంగా కలిశారు. అనంతరం భూపాలపల్లి నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధిపై కొద్దిసేపు చర్చించారు. నియోజకవర్గంలో పలు రోడ్లకు నిధులు వెంటనే మంజూరు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే విన్నపంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్ ఉన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును బ్యాంకర్ల సందర్శన

నవతెలంగాణ-మహాదేవపూర్

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ అన్నారం బ్యారేజీలతో పాటు కన్నెపల్లి పంప్ హౌస్ లను శుక్రవారం బ్యాంకర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వానికి సహకరించి అప్పిచ్చిన యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌తోపాటు ఇతర బ్యాంకు అధికారులు సందర్శించి పరిశీలించారు. ఇ



టీవల మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగడం, అన్నారం బ్యారేజ్ బుంగలు పడడం, వర్షాకాలంలో కన్నేపల్లి పంప్ హౌస్ మునిగి మోటర్లు మునిగిపోవడంతో ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించగా తాము అప్పుగా ఇచ్చిన నిధులు ఎలాంటి ఉపయోగంలోకి వచ్చాయో క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలుసుకోవడానికి బ్యాంకర్లు వచ్చారు. ఈ క్రమంలో మేడిగడ్డ అన్నారం బ్యారేజీలతో పాటు కన్నెపల్లి పంప్ హౌస్ లను దెబ్బతిన్న ప్రదేశాలను అణువణువు పరిశీలించి వెళ్లారు.

మనుషుల అక్రమ రవాణా నిర్మూళన అందరి బాధ్యత

- భూపాలపల్లి సీడీపీఓ అవంతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మనుషుల అక్రమ రవాణాను నిరోధించడం అందరి బాధ్యత అని భూపాలపల్లి సీడీపీఓ అవంతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐసీడీసీఎస్ కార్యాలయంలో జరిగిన శిక్షణా సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉందన్నారు. ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారున. ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు అని వివరించారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికీ అవగాహన కల్పించి రక్షించాలని సూచిం చారు.



ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బలరామ కష్ణ మాట్లాడుతూ... అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ 28 సంవత్సరాలుగా పద్మ డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమశాఖ, పోలిస్, విద్యాశాఖ, న్యాయశాఖల సమన్వయంతో ఇప్పటి వరకు 28200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికి పునరావాసం కల్పించినట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమత్తంగా ఉంటారని అన్నారు. అక్రమ రవాణాకు గురైన పిల్లలను శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ, లైంగిక దోపిడీకి అమ్ముతున్నారని తెలిపారు. నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కు గురవుతున్నారని అన్నారు. అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయాల్లో 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య, శృతి, అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ అంబర్‌సింగ్, జిల్లాలోని సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై అసత్యపు ఆరోపణలు సరికాదు

- చట్టాలు ఎవరికి చుట్టాలు కాదు
- మాజీ ఎమ్మెల్యే చౌకబారు మాటలు మానుకోవాలి : పీసీసీ సభ్యుడు మధు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని, చట్టాలు ఎవరికి చుట్టాలు కాదని వాటి పని అవి చేస్తుంటాయని, రాజకీయ అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చౌకబార్ మాటలు మానుకోవాలని టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుర్ర కొమురయ్య పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవంతో కలిసి ఆయన మాట్లాడారు. రమణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఆలయ నిర్మాణంతోపాటు ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డితో పాటు వరంగల్ రూరల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గండ్ర జ్యోతితోపాటు మరికొందరిపై కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. ఈ కేసు వెనకాల ఎమ్మెల్యే



గండ్ర సత్యనారాయణరావు హస్తం ఉందంటూ ఆరోపణ చేయడం సరికాదన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి బీఆర్ఎస్ నాయకుడేనని కాంగ్రెస్ పార్టీలో చేరలేదని వారన్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీకి ఎలాం టి సంబంధం లేదన్నారు. చట్టం తప్పు చేసిన వారిని తప్పకుండా శిక్షిస్తుందని తెలిపారు. రమణారెడ్డి తప్పు చేయకుంటే ఎందుకు భయ పడుతున్నారని ప్రశ్నించారు. మరోసారి ఎమ్మెల్యే పై అసత్య పరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్నాకర్, నాయకులు చల్లూరి సమ్మయ్య, అంబాల శ్రీనివాస్, వెంకీ యాదవ్, బౌతు రాజేష్, విజయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ గురుకుల హాస్టల్‌ను ఏటూరునాగారంలోనే ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఏటూరునాగారంలోనే ఏర్పాటు చేయాలని ఎస్సీ నేతకాని హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో నేతకాని హక్కుల పరిరక్షణ సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం ఏటూరునాగారం స్థానిక మండల కేంద్రానికి మంజూరైందని, కానీ దీనిని మల్లంపల్లిలో నిర్వహించారని, ఆ తర్వాత మంగపేటలో నిర్వహించి మళ్లీ మల్లంపల్లికి ఎస్సీ గురుకుల పాఠశాలను తరలించి కొనసాగిస్తున్నారని అన్నారు. దీనివల్ల అక్కడ సరైన వసతులు, విద్యార్థులకు భద్రత లేకుండా పోయిందన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇక్కడ నిర్వహించినప్పుడు పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యవంతంగా ఉన్నదని గుర్తు చేశారు. మల్లంపల్లికి తరలించడం ప్రహరీ లేకపోవడం మైనింగ్ ఏరియా కావడంతో అక్కడి వాతావరణం దృష్ట్యా పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హాస్టల్ నుంచి చాలామంది విద్యార్థులు వెళ్లిపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే హాస్టల్‌ను ఏటూరునాగారం తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిగొండ కాంతారావు, దుర్గం లక్ష్మికాంత్, పూసల నర్సింహారావు, జాడి వెంకట్, కొండగొర్ల రాజేష్, చిలుమల రాంబాబు, కుమ్మరి రాంబాబు, కొండ గొర్ల శ్రీనివాస్, గాందేర్ల నరసింహారావు పాల్గొన్నారు.



బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-వెంకటాపురం

ములుగు జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం ఆర్డీఓ ఆదేశాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ సర్వర్ పాషా బూత్ లెవెల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నేటి నుంచి ఆదివారం వరకు బూత్ లెవెల్ అధికారులు బూత్ స్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, రాజకీయ నాయకుల కు అందుబాటులో ఉండాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చుని సూచించారు.



నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రేగొండ

రేగొండ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ రవికుమార్‌ను శుక్రవారం రేగొండ మండల కాంగ్రెస్ నాయకులు పోలిస్ స్టేషన్లఓ మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సమస్యల పట్ల స్పందించి త్వరగా పరిష్కరించేలా అందరికీ అందుబాటులో ఉండేలా చొరవ తీసుకోవాలని కోరారు. పేద ప్రజలకు సాయం అందించడంలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గంట గోపాల్ శనిగరపు వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు గుటోజు కిష్టయ్య, పున్నం రవి, లీగల్ సెల్ జిల్లా నాయకులు బొట్ల తామస్, కొలెపాకసాంబయ్య, మేకల బిక్షపతి, బొజ్జం రవి, పత్తి తిరుపతి, నాంసాని రాంబాబు, పట్టెం శంకర్, బ్రహ్మం, క్యాతం సదయ్య, సదానందం, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | జనవరి 20, 2024 | www.navatelangana.com

రహదారి ప్రమాదాల పట్ల అవగాహన పెంచుకోవాలి

ఎస్ఐ ఎస్కె మస్తాన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

నిత్యం జరుగుతున్న రహదారి ప్రమాదాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని పస్రా ఎస్సై ఎస్ కె మస్తాన్ అన్నారు. శుక్రవారం రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలకు రోడ్డు సేఫ్టీ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జనవరి 14వ తేదీ నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 15వ తేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి తప్పనిసరిగా నిబంధనలు పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా వాహనాలను నడపాలని సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.





మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సదుపాయాలు కల్పింకచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. స్థానిక ఎంఈఓకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదని వాపోయారు. మధ్యాహ్న భోజనం కూడా నాణ్యతతో పెట్టడం లేదని, తాగునీరు లేక బయటకు వెళ్లి తాగే పరిస్థితి నెలకొందన్నారు. సమస్యల పరిష్కారం కోసం కొన్నేండ్లుగా అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనం అందించాలని, విధులు సక్రమంగా నిర్వర్తించని ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆయనవెంట మండల కార్యదర్శి గోమాస నరేష్, తదితరులు ఉన్నారు.



వేల్పుల జాతరకు రూ.100 కోట్లు కేటాయించాలి

- తుడుందెబ్బ, విద్యార్థి సంఘం నాయకులు

నవతెలంగాణ -తాడ్వాయి

వేల్పుల జాతరకు రూ.100 కోట్లు కేటాయించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి డిమాండ్ చేశారు. శుక్రవారం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కొరగట్ల లక్ష్మణ్ రావు అధ్యక్షతన మేడారం జాతర అంశం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం జాతర నిర్వహణకు ట్రస్టు బోర్డు కమిటీనీ వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కమిటీని మేడారం జాతర నిర్వహణ కోసం కాకుండా గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న కోయ నాయకపోడు వేల్పు జాతరల నిర్వహణకు బోర్డ్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలో 205 కోయ వేల్పు జాతరలు ఉన్నాయని, స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి నేటికీ అవి ఇప్ప చెట్ల కింద పూరి గుడిసెల్లోనే మగ్గుతూ జాతరలు కను మరుగయ్యాయని వాపోయారు. ఆదివాసి సంస్కృతి నీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయటం వలన ఆదివాసీలు హిందూ,క్రైస్తవ,ముస్లిం లాంటి మతాలలోకి వెళ్లి పోతున్నారని దీంతో ఆదివాసీలు అంతరించే ప్రమాదాలు ఉన్నాయని అన్నారు. ప్రతి వేల్పు జాతరకు రూ.20 లక్షల చొప్పున కేటాయించి అభివృద్ధి చేయాలని అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తె మేడారం జాతరకు రూ.200 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి రూ.75 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. వచ్చేనెల ఫిబ్రవరి నుండి జూలై వరకు జరిగే ఆదివాసి జాతరలకు నిధులు కేటాయించాలని అన్నారు. ట్రస్టు బోర్డ్, ప్రాంతాల వారీగా 30 మందితో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ నారాయణ, ప్రచార కార్యదర్శి అన్నే బోయిన సమ్మయ్య, మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి యలం విక్రమ్, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, మహేష్ తదితరులు పాల్గొంన్నారు.



ఫిబ్రవరి 11న ఆదివాసీ తెగల సమ్మేళనం

- తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు చింత కృష్ణ

నవతెలంగాణ -తాడ్వాయి

ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసి తెగల సమ్మేళనం ఫిబ్రవరి 11న మేడారం కేంద్రంగా ఆదివాసి సంఘాలు, రాజకీయ పార్టీలు అతీతంగా జాతీయ ఆదివాసి తెగల సమ్మేళనం నిర్వహించనున్నట్లు తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు చింత క్రిష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసీ తెగల సమ్మేళనానికి "దేశంలోని నలుమూలల నుండ నాయకులు హాజరవుతారని అన్నారు. రెండేండ్ల కోసారి మేడారం జాతర సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి తెగల పెద్దలు,నాయకులు కలిసి ఆదివాసి ప్రాంత సమస్యలపై చర్చిస్తారని అన్నారు. ఐదవ,ఆరవ షెడ్యూల్డ్ లోని భూ పరిరక్షణ చట్టం, పెసా చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, స్థానిక అభ్యర్థులకే ఉద్యోగ కల్పన చేయాలని ప్రతిపాదిస్తూ ప్రభుత్వాలకు విన్నవిస్తామన్నారు. ఆసియా ఖండంలోనే ఆదివాసి జాతరైన సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని మేడారం ఆదివాసీల రాజధానిగా ప్రకటించుకొని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆదివాసీ సంస్కతి,సాంప్రదాయాలు కాపాడుకొనుటకు ఆదివాసి తెగల సమ్మేళనం నిర్వహించుకోవడం జరుగుతుంది. ఇలవేల్పులైన సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఆదివాసి సంఘాలు, రాజకీయ పార్టీలకతీతంగా ఆదివాసి సమస్యలపై ప్రభుత్వాలకు విన్నవించేందుకు వేదికగా ఐక్య ఉద్యమాలు చేయటానికి పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, కబ్బాక శ్రావణ్, తుడుందెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడుల్లో ఎస్ఎంసీ ఎన్నికలు...



- స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికకు ఉత్తర్వులు జారీ
- ఈ నెల 20న నోటీసులు, 29న నిర్వహణ
- 1-8వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు పోటీచేసే అవకాశం...

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల కోలాహలం నెలకొంది. పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి, ఇతరత్రా కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకునే ఎస్ఎంసి (స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ) ఎన్నికలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాఠశాల స్థాయిలో ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్లను 1 నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులను సభ్యులుగా చేతులెత్తి ఎన్నుకునే విధానం చేపట్టనున్నారు. చివరిసారిగా 2019 నవంబర్‌లో ఎస్ఎంసి చైర్మన్ల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ క్రమంలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం మరోసారి ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతుంది. మండలంలో 5 జిల్లా పరిషత్, రెండు ప్రాథమికోన్నత,27 ప్రాథమిక,ఒక మోడల్ స్కూల్, ఒక కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాల మొత్తం 37 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో మొత్తం విద్యార్థులు 1853 మంది విద్యానభ్యసిస్తున్నారు. మండలంలోని 15 గ్రామాల్లో 37 పాటశాలకు స్కూల్ కమిటీ ఎన్నికలను ఈ నెల 29న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభం కానుంది. మొదట పాఠశాలల పరిధిలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో పాల్గొనే విధంగా హెచ్ఎం శనివారం ఉదయం నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. ఆదేరోజు విద్యార్థులు తల్లిదండ్రుల పేర్లను పాఠశాలల ఆవరణలో ప్రదర్శిం చాలి. 22న ఎన్నికల్లో పాల్గొనే తల్లిదండ్రుల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ,24న పోటీలో ఉన్నవారి తుది జాబితాను ప్రదర్శిస్తారు. 29వ తేదీన ఎన్నికలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు చేతులెత్తే విధానంలో ఎన్నుకోవాల్సి ఉంటుంది. అనంతరం 2 గంటల నుంచి 4వరకు కొత్తగా ఏర్పడిన కమిటీతో సమావేశం నిర్వహించి, పాఠశాలలోని విషయాలపై చర్చిస్తారు.

ప్రశాంత వాతావరణంలో...: ఎంఈఓ దేవా నాయక్

ప్రభుత్వ ఆదేశాలమేరకు ఎస్ఎంసీ ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపడుతున్నాం. ప్రభుత్వ జీవోను ప్రధానోపాధ్యాయులు క్షుణ్ణంగా చదివి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలి. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలు ప్రశంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి.

ఆదర్శం...భవితకు మార్గం...

- మోడల్ స్కూళ్లకు పెరుగుతున్న ఆదరణ
- ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష
- 6 నుంచి 10వరకు ప్రవేశాలకు అవకాశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ఆదర్శ పాఠశాలలకు గ్రామీణ విద్యార్థులను ఇంగ్లీషు మీడియంలో తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం ప్రవేశ పరీక్ష నిర్వహించి పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. అనుభజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. ఇక తెలంగాణ మోడల్ స్కూల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీ సీట్లను కూడా భర్తీని ప్రవేశ పరీక్ష ద్వారా చేపట్టనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా ఆంగ్లమాధ్యమంలో విద్య బోధన అందించేందుకు అప్పటి ప్రభుత్వం 2013లో మోడల్ స్కూళ్ళు (తెలంగాణ ఆదర్శ పాఠశాలలు) నెలకొల్పింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 12 మోడల్ స్కూళ్ళు ఉన్నాయి. ఒక్కొక్క పాఠశాలలో ప్రతి సంవత్సరం 6వ తరగతిలో 100 మందికి ప్రవేశం కల్పిస్తారు. టిఎస్ఎంఎస్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు కొనసాగుతాయి. ఆరో తరగతితోపాటు ఇతర తరగతుల్లో అడ్మిషన్ల కోసం ఫిబ్రవరి 22వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తులు పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.



విద్యార్థులు htpp:||telanagana ms cgg.gov. in ఆన్‌లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనో ఫైడ్, ఆధార్ కార్డు, కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ ఎత్రాలతో మిసేవా కేంద్రాల్లో కానీ, ఇంటర్ నెట్ సెంటర్లలో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఆన్ లైన్‌లో దరఖాస్తుకు తుది గడువు ఫిబ్రవరి 22. వివరాల అనంతరం పత్రాలను పాఠశాలల్లోని ప్రిన్స్ పాల్ కు అందజేయాలి. ఏప్రిల్ 7న జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 వరకు ప్రవేశ పరీక్ష ఉంటుంది. రాత పరీక్ష తెలుగు, ఇంగ్లీష్‌లో ఉంటుంది. 100 మార్కులు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. 6వ తరగతికి ఒక్కొక్క పాఠశాలలో వందమందికి ప్రవేశం ఉంటుంది. దీంతో పాటు 7 వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బడి మానేసిన ఖాళీ సీట్ల కోసం ప్రవేశానికి అవకాశం ఉంటుంది.

ప్రత్యేకతలు ఇవే..

ఎటువంటి రుసుము లేకుండా ఆంగ్లమాధ్యమంలో ఉత్తమ విద్యా బోధన ఉటుంది. పక్కా భవనంతో తరగతి గదులు ఉంటాయి. నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం అందిస్తారు. ఉచితంగా ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లను అందజేస్తుంది. 8వ తరగతి విద్యార్థులకు జాతీయ ఉపకార వేతనాలకు,ప్రతిభ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. సైన్స్, కంప్యూటర్, ల్యాబ్‌తోపాటు లైబ్రరీ సదుపాయం ఉంటుంది. 10వ తరగతి విద్యార్థులకు ఎన్‌టిఎస్ఏకు ప్రత్యేక శిక్షణ తరగతులు వంటి సదుపాయాలు ఉన్నాయి.

సద్వినియోగం చేసుకోవాలి

అర్హులైన పేద విద్యార్థులు మోడల్ స్కూల్లో ప్రవేశాలకు సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. తుది గడువు ఫిబ్రవరి 22 వరకు. అన్ని వసతులతో కూడిన ఆదర్శ పాఠశాలల్లో చక్కటి విద్య లభిస్తుంది. ఇంగ్లీష్ మీడియం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరం లాంటిది. నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన ఉంటుంది. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి.

దూడ వెంకటేశ్వర్లు, ఎడ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్



వ్యసనాలకు దూరంగా ఉండాలి

మహాదేవపూర్ ఎస్సై కె ప్రసాద్

నవతెలంగాణ-మహదేవపూర్

యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, పిల్లలు చెడు వ్యసనాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని ఏదైనా సమస్యలు ఉంటే మధ్యవర్తులను ఆశ్రయించ కుండా నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని ఎస్ఐ కే ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత సరైన దారిలో నడిచేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని, వారు ఏం పనులు చేస్తున్నారో కనిపెడుతుండాలని సూచించారు. కొత్త వారు అనుమానాస్పదంగా కనిపించినా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా డయల్ 100కి సమాచారం అందించాలని అన్నారు. లైసెన్స్‌లు లేకుండా రోడ్లపైకి రావద్దని కోరారు. చట్టపరమైన సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు. గ్రామాల్లో గుడుంబా, గుట్కా, గంజా లాంటి మత్తు పదార్థాలు విక్రయించకూడదని, విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గామస్తులు సహకారం ఉంటే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలను అరికట్ట వచ్చునని అన్నారు. సమస్యలు తలెత్తకుండా గ్రామ ప్రజలు పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని కోరారు.

'గంగుల' కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

హైదరాబాద్ హబ్సిగూడలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ మామయ్య జంగేటి వాసుదేవ్ ఇటీవల మరణించారు. శుక్రవారం ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, గ్రంథాలయ చైర్మెన్ రఘువీర్ సింగ్ పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం గంగుల కమలాకర్ కుటుంబాన్ని పరామర్శించారు.



కోటగుళ్ళకు పూజా సామాగ్రి వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్‌లు శ్రీనివాస్-జయలక్ష్మిరవీందర్-స్వర్ణలత, జెస్సి బ్యూల-విజయనంద్, వ్యాంసాని రాజు రూపశ్రీ దంపతులు పూజా సామాగ్రిని శుక్రవారం అందజేశారు. మొదట వారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పూజా సామాగ్రి అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

అన్నారం గ్రామంలో అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో శుక్రవారం అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను దేవాలయంలో అర్చకుల ఆధ్వర్యంలో పూజ అనంతరం గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి చంద్రశేఖర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, యూత్ నాయకులు నగేష్ యాదవ్, అన్ని పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు, పాల్గొన్నారు.

చంద్రుపెల్లి గ్రామంలో....

అలాగే చంద్రుపెల్లి గ్రామంలో అయోధ్య నుంచి వచ్చిన రాముని అక్షింతలు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాడి సురేందర్, అన్ని పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఓటర్ నమోదుకు స్పెషల్ క్యాంపెయిన్

- తాసిల్దార్ ఖాజా మొహీనుద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఈనెల 20, 21వ తేదీల్లో ఓటరు నమోదు స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తహసీల్దార్ ఖాజామొహినొద్దీన్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన యువతీ, యువకులు ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకోని వారి కోసం ఈనెల 20, 21వ తేదీల్లో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని 28 పోలింగ్ కేంద్రాల్లో 18 ఏళ్ల నిండిన వారు ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని, సవరణలకు ఫారం 8, తొలగింపుకు ఫారం 7 ద్వారా దరఖాస్తులను బీఎల్ఓలకు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓటర్ నమోదు చేయించాలి : తహసీల్దార్

నవతెలంగాణ-మహాదేవపూర్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా నేడు, రేపు స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ప్రతీ బీఎల్ఓ వారి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండాలని తాసిల్దార్ లక్ష్మీరాజయ్య ప్రకటనలో తెలిపారు. 1.1.2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు కాని వారి నుండి ఫారం-6లను తీసుకోవాలన్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రతీ బీఎల్ఓ నుండి సంభందిత తహసీల్దారు కార్యాలయం ద్వారా రిపోర్ట్ తీసుకుంటారని అన్నారు. హాజరు కాని బీఎల్ఓల వివరాలు జిల్లా కలెక్టర్ కు తగు చర్య నిమిత్తం పంపిస్తామని అన్నారు.

నవోదయ పరీక్షలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-వెంకటాపురం

ఆరవ తరగతిలో నవోదయ ప్రవేశాలకు జరుగు పరీక్షకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం జిల్లా పరిషత్ హై స్కూల్లో జరుగు నవోదయ ప్రవేశ పరీక్షల్లో వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన 80 మంది విద్యార్థుల విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలుగు మీడియంలో 30 మంది, ఇంగ్లీష్ మీడియం లో 50 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల 45 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం బెంచీలు, మరుగుదొడ్లు, త్రాగునీరు సిద్ధం చేసినట్లు వివరించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయపాలన పాటించాలని పేర్కొన్నారు.

'నేటి నుండి చిరుతల రామాయణ పట్టాభిషేక మహోత్సవం'

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాలేశ్వరం గ్రామంలోనేటి నుండి 25 వ తేదీ వరకు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం, 25న ఉదయం 8 గంటల నుండి శ్రీ సీతారామ పట్టాభిషేకం మహోత్సవం అంగరంగ వైభవంగా కట్టెకోల అశోక్ కుమార్ గురువు ఆధ్వర్యంలో జరగనుందని కాళేశ్వరం గ్రామ చిరుతల రామాయణం బృందం నిర్వాకులు ప్రకటనలో తెలిపారు. ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల నోటిఫికేషన్

- జిల్లా విద్యాశాఖాధికారి రాంకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ. స్థానిక సంస్థల పాఠశాలలు ,కస్తూర్బా గాంధీ,యుఆర్ఎస్, మోడల్ స్కూల్స్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ .ప్రభుత్వ గురుకులాలు మరియు ఏయిడెడ్ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల(ఏస్ఎంసి)ఏర్పాటు నిమిత్తము ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి రామ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలోని ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు ఒక తరగతి నుండి ముగ్గురు పేరెంట్స్ ను కమిటీ మెంబర్స్ గా ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయి ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు 15 మందిని. ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి ఒకటో తరగతి నుండి ఏడో తరగతి వరకు 21 మందిని. హై స్కూల్ స్థాయి ఆరవ తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవాలన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ లో చైర్మన్ వైస్ చైర్మన్ ఎక్స్ అఫీషియల్ మెంబర్. (ప్రధానోపాధ్యాయులు) ప్రతి తరగతి నుండి ముగ్గురు ఎంపిక కాబడిన సభ్యులు. ఎక్స్ -అఫీషియో సభ్యులు ఐదుగురు. కో అప్టేట్ సభ్యులు ఇద్దరూ శాశ్వత సభ్యులుగా స్థానిక సర్పంచ్/మున్సిపల్ చైర్ పర్సన్/మేయర్ ఉంటారని తెలిపారు. ఎన్నికల షెడ్యూలు ప్రకారంగా స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎన్నికల నిర్వహణను పూర్తి చేయాలని ఆదేశించారు.



అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం,మల్హర్,మహాముత్తారం మండలాల్లోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలను భూపాలపల్లి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. చిన్నారుల సంఖ్య, మౌలిక వసతులు, ప్రయివేటు, సొంత భవనాలు ఎన్ని ఉన్నాయి? కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీటి, విద్యుత్ తదితర వసతులపై అరా తీశారు. ఈ క్రమంలోనే మండలంలోని తాడిచెర్ల-6, చిన్నతూండ్ల-2, రుద్రారం-2 తదితర సెంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ నర్సింగరావు, మహాదేవపూర్ ప్రాజెక్టు సీడీపీఓ రాధిక, మండల సూపర్ వైజర్ సరస్వతి పాల్గొన్నారు.